Published from Visakhapatnam PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 88 | మంగళవారం | మార్చి 3, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 88 | Tuesday | 3 MARCH 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

## ప్రధాని మోదీ

- భారత్-కెనడా సీఈవోల ఫోరమ్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- టీ20 మ్యాచ్‌లా ఇరు దేశాల బంధం ముందుకు సాగాలని ఆకాంక్ష
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ
- భారత్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో కెనడా పాల్గొనడంపై హర్షం

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా-కెనడా సీఈవోల ఫోరమ్'లో పాల్గొన్నారు.

- మిగతా 2లో..



# న్యాయం గెలిచిందా.. ఓడిందా..?


- మద్యం కేసులో ముఖ్యమంత్రినే అరెస్ట్ చేసారు...
- అపై జైలు పాలు చేశారు
- ఇప్పుడేమో నిర్దిష్టమైన ఆధారాల్లేవ్ అన్నారు...
- ఆధారాలేని కేసులో అన్యాయం జరిగిందెవరికి..!.
- చేయని తప్పుకు శిక్ష అనుభవించారు గా...
- ఇక్కడ నేరం చేసిందేవరు..
- వ్యవస్థల్లో ఉన్న లోపాలేమిటీ..
- ప్రజాస్వామ్య వ్యవస్థ నేడమయింది..
- ఇది సరైన ప్రజాస్వామ్య వ్యవస్థ అంటారా...
- కేజ్రీవాల్ ఉదంతం నేర్పిన పాఠమేమిటీ..?

(రామమోహన్ రెడ్డి)

చట్టంన్యాయం మరియు ధర్మం సమాజ క్రమానికి మూలాధారాలు. చట్టం ప్రభుత్వంచే నిర్దేశించబడిన నియమాలైతే న్యాయం ఆ చట్టం పరిధిలో జరిగే ధర్మబద్ధమైన విచారణ. ధర్మం అనేది అత్యున్నత నైతికత సత్యం మరియు మానవత్వాన్ని రక్షించే మార్గం. చట్టం మారవచ్చుకానీ ధర్మం సనాతనమైనది.అది మారదు. చట్టం నిబంధనలను చెబితే న్యాయం సత్యాన్ని వెలికితీస్తుంది.

ధర్మం సరైన మార్గంలో జీవించేలా చేస్తుంది ఇక్కడ చట్టం తెలియకపోవడం సాకు కాదు.అనేది సహజ సిద్ధమైనది.అలాంటప్పుడు నేడు జరుగుతున్న పరిణామాలు చాలా ఆసక్తికరంగా ఉంటున్నాయని చెప్పాలి వంద మంది దోషులు తప్పించుకున్న ఒక నిర్దోషి కి మాత్రం అన్యాయం జరగకుండా చూడాలన్నది భారత న్యాయవ్యవస్థ ధర్మమనేది ఒకటిగా ఉన్నట్టు న్యాయ నిపుణులు చెబుతుంటారు.కానీ ఆలా అనేక మంది నిర్దోషులు కూడా అన్యాయంగా జైలు జీవితం గడపడం వెనుక ఉన్న లోపాలేమిటీ అన్నది ఇక్కడ ప్రధాన ప్రశ్నగా మిగిలిపోతుంది.

2 పేజీలో..



సమర్ధ పాలనకు అన్ని శాఖల్లోనూ


# ఏఐ వినియోగం


- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్ధత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్సన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... వివిధ అంశాలపై చర్చించారు.

డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి... వినియోగిం చుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.

2 పేజీలో..





## ఏపీని 'తెలుగునాడు'గా మార్చాలి..

- తెలుగుదనం రాష్ట్రం పేరులో లేదు
- గరికిపాటి డిమాండ్..

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : రైల్వేస్టేషన్లు పేర్లు మారుతున్నాయి. ఈ జాబితాలోకి ఇప్పుడు రాష్ట్రాలు కూడా చేరిపోయాయా? కేరళను కేరళం అని మార్చిన మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌ను 'తెలుగునాడు'గా మార్చాలనే డిమాండ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఇదే విషయాన్ని ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు ప్రధానంగా డిమాండ్ చేశారు. అప్పుడే తెలుగువారికి గుర్తింపు వస్తుందని అంటున్నారు. ఇంకాస్త లోతుల్లోకి వెళ్తే..

2 పేజీలో..



గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాస ఆంధ్రులను తక్షణం

## సురక్షితంగా తీసుకురావాలి

వైసీపీ అధినేత వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : మధ్య పాశ్చ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ప్రవాస ఆంధ్రులను సురక్షితంగా తీసుకురావాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

2 లో

## బీఆర్ నాయుడు ఒక భయంకరమైన స్త్రీలోలుడు

- పవిత్రమైన భగవద్గీతను విసిరికొడతావా?
- టీటీడీ చైర్మన్‌గా నీకు ఏం అర్హత ఉంది?
- ఏ మాత్రం నైతికత లేని వ్యక్తి బీఆర్ నాయుడు
- సీఎం వెంటనే ఆయన్ను చైర్మన్ పదవి నుంచి తొలగించాలి
- భూమన కరుణాకర్‌రెడ్డి డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అనైతిక ప్రవర్తన, బయటకు వచ్చిన ఆయన వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలను గాయపర్చాయని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ధ్వజమెత్తారు.

2 పేజీలో..



# రాయలసీమకు రాజయోగం







- రానున్నది రాయల కాలం
- మట్టిలో మాణిక్యం..భూమి బంగారం
- సీమ చెంతకు పవర్ ప్రాజెక్టులు
- కందనవోలు ముఖంలో కొత్త కళలు
- కడప గడపలో వెలుగులు
- అనంతలో కోటి కాంతులు
- పంట..పంటకు వ్యత్యాసాలు
- ఆదుకుంటున్న..యాజమాన్యాలు
- మారుతున్న రైతన్న..తలరాతలు

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : ఒకప్పుడు రతనాలను రాశులుగా పోసి బజారులో అమ్మిన ఘనత మనది. కాలం మారింది. కరువు కబళించింది. రాయలసీమను చితికి పోయేలా చేసింది. డొక్కల కరువు దారిద్ర్యాన్ని మిగిల్చింది. అన్నమో రామచంద్రా..అనే దుస్థితికి దిగజార్చింది.కానీ కాలం అన్నీ వేళలో ఒకేలా ఉండదు కదా!

2 లో

ప్రజాభూమి
మంగళవారం, మార్చి 3, 2026


# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాస ఆంధ్రులను తక్షణం సురక్షితంగా తీసుకురావాలి

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్నారని, ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితుల్లో అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు, భద్రత కొరవడిందన్నారు. మరోవైపు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు వల్ల చాలా మంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి, అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.అందువల్ల రాష్ట్రానికి చెందిన వారందరినీ సురక్షితంగా ఇక్కడికి తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపాలని, ఈ విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుని, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా వారందరినీ తరలించాలని కోరారు. ఇంకా గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలతో కూడా సమన్వయం చేసుకుని, ప్రవాస ఆంధ్రుల పరిరక్షణకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా అక్కడి వారి పరిస్థితిని ఎప్పుడికప్పుడు, వారి కుటుంబాలకు తెలియజేసే విధంగా ఇక్కడ ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లు కూడా అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్న వైయస్ జగన్, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సమర్ధ పాలనకు అన్ని శాఖల్లోనూ ఏఐ వినియోగం



రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

# ఏపీని 'తెలుగునాడు'గా మార్చాలి..

**తెలుగుదనం రాష్ట్రం పేరులో లేదు- గరికిపాటి**



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇంకా బ్రిటీషర్లు పెట్టిన పేర్లు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత తొలుత పలు నగరాల పేర్లు మార్చారు. ఆ తర్వాత పలు ప్రాంతాల్లో రైల్వేస్టేషన్లను మార్చారు. ఇప్పుడు రాష్ట్రాల పేర్లను మారుస్తున్నారు. ఎందుకంటే అవన్నీ బ్రిటీషర్స్ హయాంలో ఏర్పాటు చేసినవే. ఇక అసలు విషయానికి వద్దాం.రీసెంట్‌గా కేరళ ప్రభుత్వం రిక్వెస్టు మేరకు కేరళ పేరును కేరళంగా మార్చారు కేంద్రంలోని ప్రధాని మోదీ. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ పేరుని 'తెలుగునాడు' మార్చాలని డిమాండ్ చేశారు ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు. అమలాపురంలో మూడో ప్రపంచస్థాయి తెలుగు మహాసభలు వైభవంగా సాగుతున్నాయి. రెండురోజులపాటు జరిగే మహాసభల ప్రాంగణానికి దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ పేరు పెట్టారు.

**ఆంధ్రప్రదేశ్ పేరుని 'తెలుగునాడు'గా మార్చాలని గరికిపాటి డిమాండ్**

ఈ కార్యక్రమానికి ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు జ్యోతి ప్రజ్వలనతో మహా సభలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన గరికపాటి నరసింహారావు.. ఓ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. కేరళను 'కేరళం' అని మార్చినట్లే ఆంధ్రప్రదేశ్‌ని 'తెలుగునాడు'గా మార్చాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అనేది తెలుగు మాట కాదని తేల్చేశారు. మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఎలానో ఆంధ్రప్రదేశ్ కూడా అంతేనని తేల్చి చెప్పేశారు. మన రాష్ట్రం పేరులో తెలుగుదనం లేదని మనసులోని మాటను బయటపెట్టారు. తమిళనాడు మాదిరిగా తెలుగునాడు అని మార్చేందుకు మాజీ సీఎం నందమూరి తారక రామారావు తీవ్ర ప్రయత్నాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆయన ఆశయాలకు అనుకూలంగా మార్చినప్పుడు తెలుగు ప్రజలకు జాతీయ అభిమానం ఉంటుందన్నారు. తమిళనాడు మాదిరిగా ఏపీని 'తెలుగునాడు'గా మార్చాలన్నారు. కేరళ ప్రజలు కేవలం ఒక్క సున్న లేనందున మార్చాలని పట్టుబట్టారని అన్నారు. కేరళ వాళ్లకున్న పట్టుదల మనలో ఉంటే తెలుగు ప్రజల బతుకులు కూడా మారుతాయని చెప్పుకొచ్చారు. గరికిపాటి చెప్పటినట్టుగా దేశంలోని చాలా రాష్ట్రాలకు ఆయా రాష్ట్రాల ఐడెంటిటీ ఉంది. కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే లేదు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండడంతో తెలుగునాడు పేరు మార్చడం ఈజీ అవుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ఇప్పుడు కాకపోయినా రేపటి రోజైనా 'తెలుగునాడు'గా పేరు మారడం ఖాయం.

# న్యాయం గెలిచిందా..ఓడిందా...?

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు నమోదు అయిన కాబడుతున్న అనేక కేసుల్లో అనేకమైన విచిత్ర పరిస్థితి ఏర్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాము.

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఈ దేశానికి నేర్పిన పాటమేమిటన్నది ప్రధాన చర్చ సాగుతోంది.ఒక సామాజిక మార్పుకోసం అన్నాహజారే తో ఉద్యమం లోకి వచ్చి రాజకీయ పార్టీ ప్రారంభించి హస్తిన పీఠాన్ని కైవసం చేసుకుని నిడారంబర పాలన అందుంచిన అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ పర్వం దేశమంతా చర్చ నీయాంశం గా మారి ఆప్ ప్రబుత్వం పతనమైంది. కానీ నేడు న్యాయస్థానం అకేసు లో ఆదారాల్లేవని కొట్టివేయడం జరిగింది. న్యాయ వ్యవస్థ ఇచ్చిన తీర్పు ను గౌరవించడం తప్పని పరిస్థితి అదే సందర్భంలో నిర్దోషిత్వతం బైట పడటం మంచిదే అయిన దోషిగా ముద్రవేయబడి కొన్ని నెలల పాటు జైలు జీవితం గడిపి తమ ఆత్మస్థైర్యం ,సామజిక, రాజకీయ స్థిరత్వం దెబ్బతిన్న పరిస్థితులు ఎలా సమకూరతాయన్న ఆలోచన ప్రజల్లో కొత్తగా వినిపిస్తోంది.

ఇదే కేసుతో ఉభయతెలుగు రాష్ట్రాల కు చెందిన గత ప్రభుత్వాలు ఇటు వైసీపీ, అటు బి ఆర్ ఎస్ లకు కూడా చుట్టి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అంటకట్టే ప్రయత్నం చేశారు. అటు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ను ఏకంగా జైలు పాలు చేశారు.తీరా చూస్తే ఆ కేసు ఆదారాల్లేవని కొట్టి వేయడం జరిగింది.

దీనిని బట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థ అనేది ఇంకా గట్టిగా పనిచేస్తుంది కాబట్టి దోషులకు శిక్ష ఆలస్యం అయినా నిర్దిషుల కు కొంత ఊరట కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతుంది.

ఇలా ఎందుకు అనాల్సి వస్తుందని అంటే ఉమ్మడి ఆంద్ర రాష్ట్రంలో కడప ఎంపీగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దోచుకున్నరని పదహారు నెలలు జైలు లో ఉంచారు.అపై బెయిల్ పై వచ్చి ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష, అధికార పార్టీ నాయుకుడు అయ్యాడు.

పదహారు సంవత్సరాలు అయిన ఆకేసుల్లో అనేకం కొత్తివేయబడ్డాయి.అందులో ముద్దాయిలు ఉన్నా అనేకమంది ప్రముఖులు నిర్దోషులు గా ఋజువః కాబడ్డారు. ఇక బళ్లారి మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్ రెడ్డి కేసు దేశం మొత్తం సంచలనం రేపిన ఆ కేసు కూడా తుస్సుమని పోయింది. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను స్కిల్ కేసులో నాడు యాభై ఆరు రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలు లో ఉంచారు నేడు అకేసు కూడా ఆధారాలు లేవని ఋజువు కావడం జరిగింది. దీనిని బట్టి చూస్తే ఇవన్ని కూడా రాజకీయ పేరెపితం కోసం తమ ఆధిపత్యాన్ని చేలాయించి తమ అధికారాన్ని దక్కించుకుంటూ ఉండటం కోసం బనాయింప బడుతున్న కేసులే తప్ప యాదార్ధంగా న్యాయ వ్యవస్థ పరిధిలో నేరం రుజువు చేయలేనివే అన్నది చివరికి ప్రజల్లో కొత్త రకం వ్యాఖ్యలు నడుస్తూ ఉన్నాయి.అలాంటి సందర్భంలో న్యాయం గెలిచిందా ఓడిందా అన్న ధర్మ సందేహం కలుగుతోంది యావత్ ప్రజానీకానికి.

# టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల సంబంధాలను క్రికెట్‌తో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు.ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మీలో చాలామంది క్రికెట్‌ను గమనిస్తూనే ఉంటారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో కెనడా జట్టు ఆడటం మనందరికీ ఎంతో సంతోషాన్నిచ్చింది. టీ20 క్రికెట్‌లో వేగవంతమైన నిర్ణయాలు, భయంలేని స్ట్రోక్స్, మ్యాచ్ విన్నింగ్ పార్ట్‌నర్‌షిప్‌లు ఎలా ఉంటాయో.. అలాగే భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి" అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

మరోవైపు, భారత్‌లో జరిగిన 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో కెనడా ప్రదర్శన అంతంతమాత్రంగానే సాగింది. గ్రూప్-డిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ వంటి జట్లతో పోటీపడిన కెనడా.. ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటింగ్‌లో అప్పుడప్పుడు మెరుపులు మెరిపించినా, నిలకడలేమి కారణంగా సూపర్-8 రేసులోకి రాలేకపోయింది.



# బీఆర్ నాయుడు ఒక భయంకరమైన స్త్రీలోలుడు

అత్యంత పవిత్రమైన ధార్మిక సంస్థకు అధ్యక్షుడిగా ఉంటూ ఇలాంటి అప్రాచ్య కార్యకలాపాలకు పాల్పడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. అంత అడ్డంగా ఆధారాలతో సహా దొరికినా, బీఆర్ నాయుడు తన వీడియోలు మార్ఫింగ్ అని అబద్ధాలు ఆడుతున్నారని ఆక్షేపించారు. కానీ, 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' నిర్ధారిత సంస్థలు ఆ వీడియోలన్నీ ఒరిజినల్ అని స్పష్టం చేశాయని వెల్లడించారు.

తప్పు చేసి దొరికిపోయి, ఇప్పుడు మా అధినేత వైయస్ జగన్‌పైనా, వైవీ సుబ్బారెడ్డి పైనా ఏకవచనంతో, నీచంగా మాట్లాడటం బీఆర్ నాయుడు అహంకారానికి నిదర్శనమని భూమన ఆగ్రహించారు. 'నా కాలిగోటికి కూడా సరితూగని నువ్వు నా గురించి మాట్లాడతావా?' అంటూ, తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి.. బీఆర్ నాయుడికి చురకలంటించారు.

**ప్రెస్‌మీట్‌లో భూమన కరుణాకర్‌రెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే"**

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్త్రీలోలుడని 2019లోనే ఆధారాలు బయటపడ్డాయి. అలాంటి వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగించడం అంటే సాక్షాత్తూ శ్రీ వెంకటేశ్వరస్వామిని అవమానించడమే. బీఆర్ నాయుడుకు ఏ మాత్రమైన సిగ్గు. కనీస నైతికత ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. లేని పక్షంలో చంద్రబాబునాయుడే ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలి. లేదా చంద్రబాబు ఆయన్ను వెంటనే పదవి నుంచి తొలగించాలి.

బీఆర్ నాయుడు మరో మహిళతో చనువుగా ఉన్న ఫోటోలు, వీడియోలు బయట పడడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీసింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన దేవస్థానానికి పాలకమండలి అధ్యక్షుడిగా ఉండి, ఇలాంటి అనైతిక, అప్రాచ్య కార్యకలాపాలకు పాల్పడ్డంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అంత పక్కాగా ఆధారాలతో సహా దొరికినా కూడా, బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ, సరైన వివరణ ఇవ్వకుండా, తన ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేశారని దబాయించారు. ఆ తర్వాత మాట మార్చి, తమ రెండు కుటుంబాల మధ్య 30 ఏళ్ల అనుబంధం ఉందని కల్లబొల్లు కబుర్లు చెప్పారు. ఇంకా బీఆర్ నాయుడు దుర్యోధనుడి కంటే అహంకారంగా మాట్లాడుతూ నన్ను, మా నాయకుణ్ని ఏకవచనంతో సంబోధించారు. 'బీఆర్ నాయుడు వంటి ఛప్రాసీ



గురించి ఆలోచించడం ఇష్టం లేకే మేం ఆ భాష మాట్లాడ్డం లేదు. నా కాలి గోటికి కూడా నువ్వు సరి తూగవు. అలాంటి నువ్వా నన్ను విమర్శించేది'!. 1974లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేను ఇచ్చిన కరపత్రం తీసుకోకపోతే, ఆయన జుబ్బా పట్టుకుని లాగి మరి ఆయన చేతిలో కరపత్రం పెట్టిన ధైర్యం నాది. అలాంటి నా గురించి నువ్వా మాట్లాడేది?. బీఆర్ నాయుడు ఏ మహిళతో ముప్పై ఏళ్ల అనుబంధం అన్నాడో సదరు మహిళ.. 2019 ఎన్నికల టైంలో అప్పటి టీడీపీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడుకి, నారా లోకేష్‌కు, పవన్‌కళ్యాణ్‌కు లేఖ రాశారు. తాడేపల్లి ఇందులేఖ తన ఉత్తరాల్లో బీఆర్ నాయుడుతో సంబంధాల గురించి స్పష్టంగా రాశారు. 'తాము 36 ఏళ్ల క్రితం తెనాలి నుంచి హైదారాబాద్ మణికొండలో నివాసం ఉంటున్నామని, తనకు బీఆర్ నాయుడికి 25 సంవత్సరాలుగా ఉన్న పరిచయం కాస్తా రిలేషన్‌గా మారిందని.. అయితే తమ ప్రయాణంలో బీఆర్ నాయుడు వల్ల తనకు సుఖం, సంతోషం లేకపోగా అనేక అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు పడ్డానని, కేవలం తన అవసరాల కోసమే నాతో రిలేషన్‌లో ఉంటున్నారన్న విషయం అర్థం కావడానికి నాకు ఏళ్లు పట్టింది. నాకు 16 ఏళ్ల కూతురు కూడా ఉందని, బీఆర్ నాయుడుతో తన సంబంధం మొదలైన తర్వాత, తన కూతురికి ఆటో ఇమ్యునో డిసీజ్ (ఎస్ఎల్ఇ) వచ్చిందని, ఇప్పుడు తన కూతురు జీవన్మరణ పోరాటం చేస్తోందని ఆవేదన చెందారు.


వాస్తవాలన్నీ ఇలా ఉంటే, బీఆర్ నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, బూతులు తిడుతూ నీకు తాళి కట్టానా అని పదే పదే ప్రశ్నిస్తూ నీచంగా చూస్తున్నా.. ఇన్నాళ్లూ బాధలు భరిస్తూ ఉన్నానని చెప్పారు. కాగా, తాను టీడీపీ అభిమానిని కావడంతో, మనస్ఫూర్తిగా నమ్మి ప్రేమించిన నాయుడిని రోడ్డున పడేయడం ఇష్టం లేక ఫిర్యాదు కూడా చేయలేదని చెప్పుకొచ్చారు. ఇంకా బీఆర్ నాయుడు భయంకరమైన స్త్రీలోలుడు. వావివరసలు లేని వ్యక్తి అని ఇందులేఖ తన లేఖలో పేర్కొన్నారు. బీఆర్ నాయుడు వంటి వ్యక్తికి అత్యున్నత పదవి ఇస్తే.. చిన్న పని కోసం మహిళలు వచ్చినా వారిని ఇబ్బంది పెడతారు. అది పార్టీకి చెడ్డపేరు తెస్తుంది. ఈ ఉత్తరంలో నేను రాసిన ప్రతి అక్షరానికి కట్టుబడి ఉన్నానని అంటూ'.. ఇందులేఖ తన లేఖలో స్పష్టంగా రాశారు. ఇప్పుడు చెప్పు బీ ర్ నాయుడు నీ యవ్వారం ఏంటి? నీ బతుకు ఇది. పశువు కంటే హీనమైన వ్యక్తివి. పవిత్రమైన దేవాలయంలో పాడు పనులు చేస్తున్న నీచుడివి నువ్వు. చంద్రబాబునాయుడుకి లేఖ రాసినా పట్టించు కోలేదంటే.. ఆయన కూడా ఇలాంటి ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి నీచుడికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చారనిపిస్తుంది. ప్రెస్‌మీట్ పెట్టి తగ్గేది లేదంటున్నాడు. నీ లాంటి వాళ్లను మనిషిగా కూడా నేను చూడ్డం లేదు. నేను నీ దగ్గరకి వచ్చానని చెప్పుకుంటున్నావు. నిన్ను చూస్తే భయపడుతున్నానని చెపుతున్నావు. నీలాంటి దద్దమ్మలు ఈ పదవికి అర్హులు కాదు. నువ్వు వాడిన బాష వల్లే ఇలా తిరిగి మాట్లాడాల్సి వచ్చింది. అందుకు నేను సభ్యసమాజానికి క్షమాపణ చెబుతున్నాను. హైదరాబాద్ నడిబొడ్డున వ్యాపారాలు చేస్తున్నానని చెబుతున్నావు. నీ అక్రమ వ్యాపారులు, నువ్వు సంపాదించిన వేలాది కోట్ల అక్రమ సంపదన అందరికీ తెలుసు.

టీటీడీలో 2002లో లక్ష్మయ్య అనే సీనియర్ అసిస్టెంట్‌కు వివాహేతర సంబంధం ఉంటే, అతణ్ని ఉద్యోగం నుంచి తొలగించారు. టీటీడీకి అంత పవిత్రత ఉంటుంది. కానీ, నీవు ఇప్పుడు దాని పవిత్రతకు దిగజార్చుతున్నావు. కాగా, భగవద్గీత లో రూ.50 కోట్లు మింగేశారంటూ, బోర్డు సమావేశంలో విసిరాడని తెలిసింది. ఆ పుస్తకాల్లో నేను మందుమాట రాశానని ఆ పుస్తకాలను విరిసికొట్టాడు. అసలు భగవద్గీత విలువ నీకు తెలుసా నాయుడు?. కృష్ణ భగవానుడి భగవద్గీతను ఐదు భాషల్లో ప్రచురిస్తే ఛీ భగవద్గీత అంటావా?.." అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాయలసీమకు రాజయోగం

రాయలసీమకు రాజయోగం వచ్చింది. మళ్లీ రాయల కాలం రాబోతుంది. సీమ చెంతకు కొత్త కొత్త పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయి.మట్టిలో మాణిక్యాలు పండించ బోతున్నాయి. భూమి బంగారమయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయి.రాయలసీమ ముఖ ద్వారం కర్నూలు నుంచి ప్రారంభమైన పవర్ ప్రాజెక్టుల పరుగులు అనంతలో కోటి వెలుగులు వెలిగిస్తూ... కడప గడపలో అడుగుపెడుతున్నాయి. అటు నుంచి కర్ణాటకలో ప్రవేశించి దక్షిణాది రాష్ట్రాలకు వెలుగులు నింపుతున్నాయి.సోలార్, విండ్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. భవిష్యత్తులో మానవ మనుగడుకు అవసరమయ్యే విద్యుత్ ఇంధనాన్ని ముందుగానే సేకరించి సబ్ స్టేషన్ లలో నిల్వ ఉంచు తున్నాయి. ఆ తర్వాత ట్రాన్స్మిషన్ లైన్ల ద్వారా అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాయి. పవర్ ప్రాజెక్ట్ లు అంటే పరిశ్రమలో, జాతీయ రహదారిల మాదిరి కాదు. వాటికి అయితే రైతుల భూములను బలవంతంగా నైనా లాక్కుంటారు.పవర్ ప్రాజెక్టుల పరిస్థితి పూర్తిగా వేరుగా ఉంటుంది.సోలార్ కు రైతుల భూములను యాజమాన్యం కేవలం కౌలుకు మాత్రమే తీసుకుంటుంది. భూములను బలవంతంగా తీసుకోదు. ఇక విండో లకు కొండ, బీడు, పోరంబోకు భూములపై ప్రత్యేక దృష్టి పెడు తుంది.విద్యుత్ ట్రాన్స్ మిషన్ల టవర్ లకు రైతుల నుంచి భూములు కొనడం జరుగదు.రైతుల అంగీకారం తోనే కేవలం టవర్ నాలుగు కాళ్ల కు మాత్రమే భూమి సేకరించడం జరుగుతుంది. అందుకు రైతులకు ఏమాత్రం అన్యాయం జారుకుండా పరిహారం ఇచ్చి యాజమాన్యం ఆదుకుంటుంది. రైతుల నుంచి తీసుకున్న భూమికి హక్కుఅధికారం ఆ రైతుకు ఉండేలా నిర్ణయిస్తుంది.

**పంట పంటకు... పరిహార వ్యత్యాసం.**



పవర్ ప్రాజెక్టులు సోలార్, విండో, టాన్స్ మిషన్ టవర్ ల ఏర్పాటు లో రైతన్నకు అన్యాయం జరగకుండా చాలా కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పంటను బట్టి పరిహారం నిర్ణయిస్తారు. కొన్నిచోట్ల బీడు భూములు ఉండవచ్చు అక్కడ పరిహారం తక్కువగా ఉంటుంది. మరికొన్ని చోట్ల మాగాణులు అంటే నీటిపారుదల భూములకు అయితే పరిహారం వేరుగా ఉంటుంది. సజ్జ, జొన్న, వేరుశనగ వంటి వర్షాధార పంటలకు నష్టపరిహారం ఆయా ప్రాంతాల్లో భూమి రేట్లు పంటల మార్కెట్ రేట్లు బట్టి నిర్ణయిస్తారు. ఇక ఉద్యానవన పంటలు మామిడి, చినీ , నేరేడు, జామ దీర్ఘకాలిక పంటల కైతే పరిహారం చాలా అధికంగా అందిస్తారు. గ్రామ,గ్రామానికి, పంట,పంటకు మధ్య పరిహారం విషయంలో చాలా వ్యత్యాసశీ ఉంటుంది. దీంతో చాలా చోట్ల అయోమయ పరిస్థితి నెలకొంటుంది. ఆ ఊరి ప్రజలకు అయితే ప్రాజెక్టు యాజమాన్యం వారు అధిక పరిహారం ఇచ్చారని మా ఊరి ప్రజలకు అంతే ఇవ్వాలని చాలా చోట్ల డిమాండ్ పెరిగిపోతుంది. అపోహ కూడా అధికంగా ఉంటుంది. పరిహారం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చాలా పగడ్బందీగా ఆయా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోనే శ్రీశ్రీఅంచనాలు వేసి అన్నదాతలకు ఆసరా యాజమాన్యాలు నిలుస్తున్నాయి.

**సీమలో మారుతున్న... రైతన్న తలరాతలు.**

ఏటా చినుకు రాలక, పంటలు పండక, నిత్యం నేల తల్లిని చూస్తూ నలిగిపోతున్న రైతన్న కు పవర్ ప్రాజెక్టులు కొండంత అండగా నిలుస్తున్నాయి. గుండె నిబ్బరాన్ని పెంచు తున్నాయి. అలిసిపోయిన అన్నదాతకు ఆసరాగా మారుతున్నాయి. పవర్ ప్రాజెక్టు తీసుకున్న కాసింత భూమికి సరిపడే పరిహారం ఇచ్చి ఆదుకుంటున్నాయి. దీంతో ఇన్నాళ్లు కన్నీళ్లు పెట్టిన సీమ ప్రజలకు కొత్త ఆశలు కలుగుతున్నాయి. ఎలాగో పంటలు కూడా పండని ఈ భూముల్లో కొంత భూమి ఇచ్చి పరిహారము అందుకుని తమ జీవితాలను బాగు చేసుకోవాలని రైతులే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. తమ తలరాతలను తామే మార్చుకుంటున్నారు. నాడు రతనాల సీమ.. నేడు రాళ్ల సీమ... మరునాడు మాణిక్య సీమ కాబోతుంది మన రాయలసీమ. పవర్ ప్రాజెక్టులతో భారతదేశానికి వెలుగునిచ్చే కేంద్రంగా మారి దేశానికే సీమ ప్రాంతం ఆదర్శం కాబోతుంది.

ఈ భూముల్లో కొంత భూమి ఇచ్చి పరిహారము అందుకుని తమ జీవితాలను బాగు చేసుకోవాలని రైతులే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. తమ తలరాతలను తామే మార్చుకుంటున్నారు. నాడు రతనాల సీమ.. నేడు రాళ్ల సీమ... మరునాడు మాణిక్య సీమ కాబోతుంది మన రాయలసీమ. పవర్ ప్రాజెక్టులతో భారతదేశానికి విద్యుత్ వెలుగులను అందించే కేంద్రంగా రాయలసీమ ప్రాంతం రాబోయే రోజుల్లో కానుంది.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలి

**- గడువులోపు సమస్యకు పరిష్కారం చూపాలి**
**- ఎన్టీఆర్ జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 174 అర్జీలు**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమ వారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, పీజీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ జి.జ్యోతి, ఏసీపీ వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పోసిబాబుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 174 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు సంబంధించి 66 అర్జీలు రాగా పుర పాలక, పట్టణాభివృద్ధికి సంబంధించి 26, పోలీస్ 18, పంచాయతీ రాజ్ 15, మార్కెటింగ్ 5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ విభాగానికి అయిదు అర్జీలు వచ్చాయి. విద్యుత్, పౌర సరఫరాలు, విభిన్న ప్రతిభావంతులు, ఆరోగ్య శాఖలకు నాలుగు చొప్పున అర్జీలు అందాయి. ఇరిగేషన్‌కు 3 అర్జీలు రాగా ఏపీఎస్ఆర్టీసీ, ఎక్సైజ్, విద్య, గృహ నిర్మాణం, మైన్స్, నైపుణ్య అభివృద్ధి, ఎండోమెంట్ కి రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. పశు సంవర్ధక, ఆయుష్, బ్యాంకింగ్ సేవలు, డీఆర్‌డీఏ, ఐసీడీఎస్, కార్మిక శాఖకు ఒక్కో అర్జీ వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పీజీఆర్ఎస్ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న విశ్వసనీయ వేదిక అని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వినికిడి పై ప్రత్యేక అవగాహన సదస్సు

### ప్రపంచ వినికిడి దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం ప్రతినిధి:
ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. యుగంధర్ ఆధ్వర్యంలో రైల్‌పేట మున్సిపల్ పాఠశాలలో వినికిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ జిల్లా నిర్వహణాధికారి డా. హిమబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నివారించదగిన బాల్య వినికిడి లోపం, చెవి లేదా వినికిడి సమస్యలు ఉన్న పిల్లలను ముందస్తుగా గుర్తించడం వలన చెవి సంరక్షణ గురించి, వినికిడి లోపాలకు గల కారణాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం చెవి సమస్యలు గల విద్యార్థులను పరీక్షించి, తగు చికిత్సను అందించారు. అతి శబ్దాల వినడం వలన వినికిడి లోపం కలుగుతుందని ఆమె తెలిపారు. చెవులను శుభ్రం చేసేటప్పుడు ఏర్బడ్స్ మాత్రమే ఉపయోగించాలని ఇతరమైన ఉపయోగించడం వల్ల వినికిడి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. చెవి సంరక్షణపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు డా. శ్రీ నిధి, డా. సాయి కిరణ్, డా. నిరీక్షణ, డా. అనూష, డా. శ్రీజ , ఆర్బీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.సోమవారం కలెక్టరు చాంబర్ నందు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లావ్యాప్తంగా మంజూరైన 307 అక్రెడిటేషన్ కార్డులు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్రిటేషన్ కార్డులు మంజూరైన విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విలేకరులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## మీకోసం అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

### సంయుక్త కలెక్టర్ నవీన్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
ప్రజల నుండి అందే మీకోసం అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం సంయుక్త కలెక్టర్, మెప్మా పిడి సాయిబాబు, సర్వ శిక్ష ఏపీసి కుమిదిని సింగ్, డిఎస్పి శ్రీనివాసరావులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక. మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 122 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించే మీకోసం అర్జీలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సత్వరమే పరిష్కరించాలని సూచిస్తూ ఉన్నారన్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సంబంధించిన అర్జీలను సానుకూలంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, జలవనరుల శాఖ ఈ ఈ కిరణ్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, ఐసిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి, మార్కెటింగ్ ఏది నిత్యానందం, సి పి డి సి ఎల్ ఎస్ ఈ పి రవీంద్రబాబు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## శంకుస్థాపనలు

### 10 లక్షల వ్యయంతో నిర్మించిన 5 గోకులం షెడ్డులను ,₹20 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం – పల్లె పండుగ 2.0 కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ₹10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 5 గోకులం షెడ్డులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ₹20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూజగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామీణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకా శాల పెంపు దిశగా వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికి రోడ్లు, నీరు, వెలుగు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పల్లె పండుగ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, నవాబుపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నంబూరి వెంకటేశ్వరరావు, చెరువు ప్రెసిడెంట్ గింజుపల్లి వెంకటయ్య, సొసైటీ చైర్మన్ చింతా వెంకటేశ్వరరావు (బుల్లి), విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జామా ఆనందరావు, విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పెనుగంచిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, అయిలపోగు వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నారీ శక్తి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలుగా దారెల్లి శారమ్మ బాధ్యతలు స్వీకరణ

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ప్రగతి నారీశక్తి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలిగా దారెల్లి శారమ్మ బాధ్యతలను స్వీకరించారు.వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ప్రగతి నారీ శక్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు పొట్లూరి దేవి. ఎన్ పి జె ఎఫ్ చైర్మన్ విజిఆర్ నారగాని. నూతక్కి కృష్ణవేణి, కోట సమాధానం. ఉమాలక్ష్మి బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ అంగడాల పూర్ణచంద్రరావు, చైతన్య సంఘాల సమితి చైర్మన్ జయచంద్ర. ఎన్ ఎఫ్ సి చైర్మన్ జయ బాబు. వత్సవాయి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కాటేపల్లి రామలక్ష్మి. పోలంపల్లి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వంకాయలపాటి ఈశ్వరమ్మ. బోనకల్లు బ్రాంచ్ కెనాల్ చైర్మన్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలంపల్లి గ్రామంలో ప్రగతి నారీ శక్తి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి దారెల్లి శారమ్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగనవాడి మరియు ఆశా వర్కర్లు మిడ్ డే మీల్స్ తదితర సంస్థలలో పనిచేసే మహిళలకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు.





## వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర వైస్ చైర్మన్‌గా కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య (క్యాప్కో) రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఆదివారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ విపత్తు స్పందన మరియు అగ్నిమాపక కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయన్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సత్యసాయి జిల్లాకు చెందిన జి. సురేష్ కుమార్‌ని, జనరల్ సెక్రటరీగా కాకినాడకు చెందిన అడ్వకేట్ శివమూర్తిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సమాఖ్య సభ్యులందరికీ కర్లపాటి కృతజ్ఞతలు తెలియజేశారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ, సంఘాల బలోపేతం, పారదర్శకతతో కూడిన సేవా కార్యక్రమాల విస్తరణ కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల అవగాహన పెంపు, చట్టపరమైన రక్షణ వ్యవస్థల బలోపేతం, గ్రామీణ మరియు పట్టణ స్థాయిలో సంఘాల సమన్వయం ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.క్యాప్కో గౌరవ అధ్యక్షులు మొగులూరు నాగేశ్వర ఆధ్వర్యంలో వేముల గౌరీ శంకర్, బి. నరేంద్ర కుమార్, మద్రి సత్యనారాయణ గారు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను విజయ వంతంగా నిర్వహించినట్లు ప్రకటించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది వివిధ అనారోగ్యాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకుని భారీగా మెడికల్ ఖర్చులు అయ్యాయి. అనంతరం ఆ మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తులు పంపించగా, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన ₹10,10,281 విలువైన చెక్కులను సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటు అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోని వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సుపరింటెండెంట్ ఇంజనీర్

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీసిపిడిసిఎల్ నూతన సుపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) పి.రవీంద్ర బాబు. ఇటీవల విజయవాడ డివిజన్ నుండి పదోన్నత పై కృష్ణా జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## ఘనంగా 'డాజిల్ స్పోర్ట్స్ వేర్' ప్రారంభోత్సవం

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
స్థానిక జగన్నాధపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖాసిం వారి 'డాజిల్ స్పో ర్ట్స్ వేర్' షోరూమ్‌ను సోమవారం అత్యం త వైభవంగా ప్రారంభించారు. ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గో పు సత్యనారాయణ విచ్చేశారు. షోరూ మ్ ను ప్రారంభించిన అనంతరం గోపు సత్య నారాయణ మాట్లాడుతూ.. స్థానిక యువతకు, క్రీడాకారులకు నాణ్యమైన స్పోర్ట్స్ వేర్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. వ్యాపార రంగంలో ఖాసిం మరిన్ని విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ నూతన షోరూమ్‌లోని వివిధ రకాల క్రీడా దుస్తులను పరిశీలించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వర్తక ప్రముఖులు పాల్గొన్నారు.



## పతాక దినోత్సవ నిధి కోసం 6.6 లక్షలు



ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం :
మన దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఎంతగానో పాటుపడుతున్నారని వారి సంక్షేమం కోసం నిధులు సమకూర్చడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ మెప్మా పీడీ సాయిబాబు ఆధ్వర్యంలో పతాక దినోత్సవ నిధి కోసం దాతల నుండి సేకరించిన 6.65 లక్షల రూపాయల బ్యాంకు చెక్కును సైనిక సంక్షేమ శాఖకు అందజేశారు.

## కూలీలకు ఏడాదికి 125 రోజుల పని దినాలు



ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఏడాదికి 125 రోజుల పని దినాలు కల్పిస్తూ కొత్తగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ వి.బి. జి రాంజీ పథకాన్ని వచ్చే 2026 27 ఆర్థిక సంవత్సరం నుండి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ రూపొందించిన వికసిద్భారత్ జి రాంజీ 125 రోజుల ఉపాధి హామీ పేరుతో గోడ పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది గ్రామీణ అభివృద్ధికి నూతన సంకల్పం, ఉపాధికి కొత్త హామీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ దోమ పిడి శివప్రసాద్ మెప్మా పీడీ సాయిబాబు, సర్వ శిక్ష ఏపి సి కుమిదిని సింగ్, డిఎస్పి శ్రీనివాసరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ : కమిషనర్ బాపిరాజు

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు తెలిపారు.జిల్లా కోర్టు సాయిబాబా గుడి ముందు డ్రైనేజీ పుడుకు పోవడంతో నీరు పారుదల లేక మురుగు వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ దృష్టికి ప్రజలు తీసుకురాగా, డివిజన్ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే మంత్రి కొల్లు రవీంద్ర మున్సిపల్ కమిషనర్ కు చెప్పి సోమవారం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు డ్రైనేజీ పూడికను తీయించడం పట్ల స్థానిక ప్రజలు మంత్రి కొల్లు రవీంద్రకు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వి వి ఎస్ బాపిరాజుకు కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్, ఏ .మహేష్, వార్డు శానిటేషన్ సెక్రెటరీ, మాచవరపు మానస వార్డు శానిటేషన్ మేస్త్రి, బి.వి .రామసేకర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి

మంగళవారం 3, మార్చి 2026

## చిరుధాన్యాల సాగు విస్తరణకు కృషి చేయాలి

-ఎస్.కె. హబీబ్ భాషా

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా శాఖాపరమైన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ఉద్యాన, వ్యవసాయ రైతులకు చిరుధాన్యాల సాగుపై విస్తృత అవగాహన కల్పించి, వాటి సాగు విస్తీర్ణాన్ని పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు. అలాగే పంట నమోదు ప్రక్రియను శాతం 100 పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రైతుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి రైతుకూ అందేలా “ఫార్మర్ రిజిస్ట్రీ” ద్వారా ప్రత్యేక గుర్తింపు సంఖ్య (రైతు విశిష్ట సంఖ్య) జారీ చేస్తున్నట్లు చెప్పారు. అగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఇంకా నమోదు చేయని రైతులందరినీ గుర్తించి, వీలైనంత త్వరగా విశిష్ట సంఖ్య నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటి పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని వివరించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని మరియు అగిరిపల్లి మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాజముద్ర పాసుపుస్తకాలతో భూ హక్కులకు చట్టబద్ధ భరోసా

-పి.ఎన్.వి. ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

రాజముద్రతో జారీ చేసిన పాసుపుస్తకాల ద్వారా రైతుల భూ హక్కులకు చట్టబద్ధ భరోసా కల్పిస్తున్నామని ఆగిరిపల్లి మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. రీ సర్వే ప్రక్రియ పూర్తిచేసి ప్రభుత్వ రికార్డులను సక్రమపరిచిన అనంతరం పాసుపుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. భూముల సరిహద్దులు స్పష్టత పొందడంతో భూ వివాదాలు తగ్గి, రైతులకు ప్రభుత్వ పథకాల అమలులో సౌలభ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. భూమి వివరాల్లో ఏవైనా సందేహాలు ఉన్న రైతులు సచివాలయాన్ని సంప్రదించాలని సూచించారు.
ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని గరికపాటి వారి కండ్రిక గ్రామంలో రీ సర్వే పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన రాజముద్రతో కూడిన 129 పాసుపుస్తకాలను శోభనాపురం సచివాలయంలో రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ఆర్ఎస్డిటి మరియన్న, వీఆర్వో ఆంజనేయ ప్రసాద్,కే. సాంబశివరావు, సర్పంచ్ విజయలక్ష్మి మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానము సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు మూసివేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము పంచారామ క్షేత్రం-పాలకొల్లు ది.03-03-2026చంద్రగ్రహణం కారణం గా మధ్యాహ్నం 3.18 ని.లకు సాయంత్రం 6.49 ని.ల వరకు చంద్రగ్రహణం : స్పర్శ కాలం మధ్యాహ్నం 3.18 ని.లకు శుద్ధ మోక్షకాలం సాయంత్రం 6.49 ని. లకు ఈ సందర్భంగా ది.3.3.2026 మంగళవారం ఉదయంగం 5.00నుండి ఉదయం గం.6.30 ని.లకు వరకు మాత్రమే శ్రీ స్వామివారి దర్శనం తదానంత్రము ఆలయంమూసి వేయబడును అని ఈఓ ముచర్ల శ్రీనివాస్ రావు తెలిపారు.మరుసటి రోజుఉదయం అనగా 4.3.2026 బుధవారం ఉదయంగం.5.30 నిముషాలకు ఆలయం శుద్ధి, సంప్రోక్షణ అనంతరం భక్తులకు శ్రీ స్వామీవారి, అమ్మవార్ల దర్శనములు ఇవ్వబడును అని కార్యనిర్వహణాధికారి, ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు.

## ఉచిత 25% సీట్లు భర్తీ చేయండి

-ఆర్గనైజేషన్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో పేద, ఎస్సీ, ఎస్టీ తదితర అర్హ విద్యార్థులకు విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల భర్తీపై నిర్లక్ష్యం తగదని ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు జిల్లా అధికారులను కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసి ప్రతి మండల విద్యాశాఖ కార్యాలయం, స్వర్ణ గ్రామ వార్డు సచివాల యాల్లో ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అధికారులు ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా, జిల్లా పరిషత్ సీఈఓ జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు సయ్యద్ మీర్జాఫర్ అలీ సయ్యద్ లాల్ సాహెబ్ ప్రేమ్ నరసింహన్ తదితరులు పిలుపునిచ్చారు.

## మల్లికార్జున స్వామికి విశేష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి శ్రీ శోభనాచల గట్టుపై ఉన్న శ్రీ శోభనాచల గట్టు శివాలయంలో సోమవారం శుక్లపక్ష చతుర్దశిని పురస్కరించుకుని మల్లికార్జున స్వామి వారికి విశేష పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపన అలంకరణ, అర్చన, అష్టోత్తర శతనామావళి పఠనం కార్యక్రమాలు భక్తిశ్రద్ధ లతో నిర్వహించబడినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ పూ జా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.అలాగే మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 గంటల నుం డి బుధవారం ఉదయం 10 గంటల వరకు బస్టాండ్ సమీపంలోని శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం, వరాహ పుష్కరణి సమీపంలో గల స్వయంభు కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ఆలయ ద్వారాలను మూసివేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి తెలిపారు. బుధవారం సంప్రోక్షణ అనంతరం భక్తులకు తిరిగి దర్శనాలు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 576 అర్జీలు

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీఎల్పీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 576 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో



సకాలంలో పరిష్కరించాలన్నారు. పునరావృతం అయ్యే అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు. రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, ఏడి సర్వే శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 19 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లాలోని పట్టనాలు, వాటి ప్రవేశ రహదార్లను పరిశుభ్రతతో తీర్చి దిద్దేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ముమ్మర స్థాయిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కోర్టు హాలులో మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్ ఇంజనీర్లులతో సమావేశం నిర్వహించి పట్టన పారిశుద్ధ్యం మెరుగుదల కార్యాచరణ పై ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించిన సందర్భంగా పట్టనాలు, వాటి ప్రవేశ రహదార్లులలో పారిశుధ్యాన్ని పెంపోందిం



చాలని ఆదేశించారన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రం కాకినాడతో బాటు సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, పెద్దాపురం పట్టనాల్లో అంతర్గత పారిశుద్ధ్యం, వాటి ప్రవేశ రహదారుల లో చెత్త తొలగింపు కార్యక్రమాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టిలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కాకినాడ నగరంలోకి నాలుగు వైపుల నుండి ప్రవేశించే ప్రధాన మార్గాలను డ్రోన్ కెమేరాలతో చిత్రీకరించి ఎక్కడెక్కడ, ఏఏ పనులు చేపట్టాలో గుర్తించి, వాటి నిర్వహణకు అంచనాలను సిద్ధం చేసి, సోమవారం సాయంత్రానికి అవసరమైన జేసిబిలు, టిప్పర్లు, స్వీపింగ్ మిషన్లు, ఇతర యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. తొలగించిన చెత్తను తరలించేందుకు స్థానికంగా డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పనుల నిర్వహణకు పూర్వ స్థితిని, పనులు పూర్తి చేసాక రూపుదిద్దుకున్న స్థితిని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ తేజ్, కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎస్. సత్యన్నారాయణ, పిఠాపురం, సామర్లకోట,పెద్దాపురం మున్సిపల్ కమీషనర్లు, మున్సిపల, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి

**డిపిఎం బి. వెంకటేష్**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని డీపీఎం బి. వెంకటేశ్ చెప్పారు.ఏలూరులో జిల్లా వ్యవసాయ కార్యాలయంలో 150 మంది రైతులు, కేదర్లతో డీబ్రీఫింగ్ సమావేశంఏలూరు జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని హాల్లో ఈరోజు 150 మంది రైతులు మరియు కేదర్లతో డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీపీఎం బి. వెంకటేశ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కు ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమన్నారు.బయో రిసోర్స్ సెం






టర్ యజమానులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కషాయాలు, జీవ ఉత్ప్రేరకాలు మరియు వాటి విధి విధానాల గురించి రైతులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తే రసాయన మందుల వినియోగం క్రమంగా తగ్గుతుందని తెలిపారు. బీఆర్సీ దుకాణాలను బలోపేతం చేసి ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా,మట్టినమూనాల సేకరణ బాధ్యతాయుతంగా చేసి, వాటిని త్వరితగతిన పరీక్షా ప్రయోగశాలలకు పంపించాలని సూచించారు. (నవధాన్యాలు), వాటి ఉపయోగాలు అమలు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, యాప్లో ప్రకృతి వ్యవసాయ రైతుల డేటా ఎంట్రీని సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు. కేడర్ల ఫీల్డ్ వెరిఫికేషన్ చెకింగ్లు నిర్వహించబడతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం గురించి ఇతర రైతులకు స్పష్టంగా వివరించి, దాని లాభాలు ఆదాయ అవకాశాలను తెలియజేసి వారిని ప్రకృతి వ్యవసాయ రైతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఎంయూ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## సిపిఐ విరాళాలు సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కు క్కునూరు మండలంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో గడపగడపకు సిపిఐ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మ య్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రమణయ్య, వరసా పాపారావు, కోమల్ల కాశి, బసవరాజుల మహేష్,, సోయం హరికృష్ణ, సూర్య కిరణ్ ,గుంటుపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలి

- చట్టాలుపైన మరింత అవగాహన పెంచుకుని మహిళలు సమస్యలను పరిష్కరించుకోవాలి.
- ఉమ్మడి జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక న్యాయసేవా అధికార సంస్థ భవనము నందు సోమవారం మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారం రోజులు పాటు నిర్వహించే అవగాహన సదస్సులో భాగంగా సోమవారం నాడు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ భవనము నందు మహిళలకు చట్టాలుపైన అవగాహన సదస్సును నిర్వహించామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ చట్టాలుపైన అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పైన మహిళలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. అందులో భాగంగా న్యాయ సేవాధికార సంస్థలు అందించి ఉచిత న్యాయ సేవలు మరియు మహిళా చట్టాలుపైన అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈరోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనమునందు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మహిళలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమయ్యే ఉచిత న్యాయ సేవలను న్యాయ సేవాధికార సంస్థలు అందిస్తున్నాయని అలాగే మహిళా ఉద్యోగులు, కార్మికులు పనిచేసే ప్రదేశాల్లో ఎదురయ్యే లైంగిక వేధింపులను పోష్ చట్టం ద్వారా ఎదుర్కోనవచ్చని తెలియ జేశారు. ప్రస్తుత సమాజంలో బాల్య వివాహాలు వల్ల మహిళలు మానసిక పరిపక్వత లేక కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్నారని,ప్రతి ఒక్కరూ ఈ సమస్య నుండి మహిళలు రక్షించడం కోసం కృషి చెయ్యాలని





సూచించారు. ఎటువంటి న్యాయ సమస్యలు లేదా సందేహాలు ఉన్న 15100 ఉచిత టోల్ ఫ్రీ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. మహిళా పోలీసు వింగు డిప్యూటీ సూపర్డెంటు ఆఫ్ పోలీసు రవిచంద్ర మాట్లాడుతూ చట్టాలను సరైన మార్గంలో ఉపయోగించు కున్నప్పుడు మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.చట్టాలను దుర్వినియోగం చెయ్యకూడదని, మహిళా పోలీసు స్టేషన్లు మహిళలు సమస్యలను పరిష్కరించడానికి ప్రతినిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. కావున సమస్యలను సామరస్య వాతావరణంలో పరిక్షించుకోవడం ఉత్తమమని సూచించారు. జిల్లా ఐసిడిఎస్ పిడి పి.శారద మాట్లాడు తూ మహిళలు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా యని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృ ద్ధి పథంలో పయనించాలని సూచించారు. మహిళా సమస్యలను పరిష్కరించ దానికి న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థతోపాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి ఇన్చార్జ్ చైర్పర్సన్ పి.వెంకటేశ్వర రావు,మెడికల్ డిపార్ట్మెంటు జ్యోతి, సిడిపిఓలు పద్మావతి, తులసి, మహిళలు,పాల్గొన్నారు.

# హింసను రెచ్చగొడుతున్న వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పాలి

- మంత్రి నిమ్మల రామానాయుడు
- రూ 4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా మానవత్వంతో పని చేస్తుంటే వైసిపి హింసను రెచ్చగొట్టే విధానాలకు పాల్పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో రూ. 4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వైకాపా జీర్ణించుకోలేకపోతోందన్నారు.కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజా



దరణను ఓర్వలేక వైసిపి హింసను ప్రోత్సహిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ప్రజాహితం, ప్రశాంత వాతావరణం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంటే, వైసిపి రాక్షసత్వంతో హింసావాదాన్ని పెంచుతోందని విమర్శించారు.వైసిపి ఐదేళ్ల నియంతృత్వ, రాక్షస పాలనకు విసిగిపోయిన ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకు పరిమితం చేసినా గుణపాఠం నేర్చుకోలేదన్నారు. రాబోయే కాలంలో ఆ 11 సీట్లు కూడా కనుమరుగయ్యేలా ప్రజలు తీర్పు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నారని పేర్కొన్నారు.2029లో అధికారంలోకి వస్తే ప్రతీకార రాజకీయాలు చేస్తామంటూ కొందరు వైసిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మంచి, మానవత్వం, అభివృద్ధి, సంక్షేమం కోరుకునే కూటమి ప్రభుత్వం కొనసాగాలా, లేక హింసా రాజకీయాలు చేసే వైసిపి కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలన్నారు. అబద్ధాలు, అసత్యాలతో మభ్యపెట్టి మరోసారి మోసం చేయాలని చూస్తున్న వైసిపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన వంటి లక్ష్యాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు.రాష్ట్రాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్లు కొనసాగించే బాధ్యత ప్రజలపై ఉందని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, జీవి,వల్లభ శ్రీనివాస్, కర్నేనగౌర్నాయుడు,రోజారమణి, జనసేన నాయకులు బోనం చినబాబు, బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్తి జక్కంపూడి కుమార్, కొల్లికొండ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయం మూసివేత

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

మంగళవారం ఏర్పడనున్న సంపూర్ణ చంద్రగ్రహణాన్ని దృష్టిలో ఉంచుకుని ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్ల ఆలయంను ఉదయం 10 గంటల నుంచి మూసివేస్తామని కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి వెల్లడించారు. గ్రహణానికి ముందు నిత్యపూజలు నిర్వహించి, అనంతరం ఆలయ ద్వారాలను మూసివేయనున్నట్లు తెలిపారు.గ్రహణం అనంతరం బుధవారం సంప్రోక్షణ కార్యక్రమం పూర్తి చేసిన తర్వాత భక్తులకు దర్శనాలు తిరిగి ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

వైద్య ఖర్చుల నిమిత్తం రీయింబర్స్మెంట్ కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి అమలాపురంలోని కార్యాలయంలో ఎంపీ హరీష్ బాలయోగి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 19 మంది లబ్ధిదారులకు 19,62,980/- (పందొమ్మిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల యనభై రూపాయలు) లను అందజేశారు. వీరిలో 17 మందికి రీఎంబర్స్మెంట్ చెక్కులు, ఇరువురికి ఎల్ ఓ సి లను అందజేసినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న వారిని ఈ విధంగా ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తమరిని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు కు, సహకరించిన ఎంపీ హరీష్ బాలయోగి కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## కూనవరంలో మీ భూమి మీ హక్కు పాసుబుక్కులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామపంచాయతీ నందు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఏర్పాటు చేసినటువంటి మీ భూమి మీ హక్కు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలను గ్రామ సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్య నారాయణ చేతులు మీదుగా ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం మండల రెవెన్యూ ఇన్స్పెక్టరు నాగూరు మీరా సాహెబు వీఆర్ఓ కుమారి కూటమి నాయకులు మరియు గ్రామ పెద్దలు గ్రామ రైతులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ నివారణకు కఠిన చర్యలు అవసరం

### టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారుతున్న ఆహార కల్తీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి కోరారు. ఆహార భద్రత శాఖను మరింత బలోపేతం చేసి, కల్తీ ఆహారంపై కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం కల్తీ ఆహారం కారణంగా దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 10 కోట్ల మంది అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. నిత్యం ఆసుపత్రులకు వెళుతున్న వారిలో దాదాపు 20 శాతం మంది కల్తీ ఆహారం వల్లే బాధపడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన ఆహార భద్రత సూచీ 2023–24 ప్రకారం ఆహార కల్తీ నివారణలో కేరళ, తమిళనాడు రాష్ట్రాలు మొదటి రెండు స్థానాల్లో నిలిచాయని, అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 28వ స్థానంలో ఉండటం ఆందోళనకరమని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహార కల్తీని గుర్తించేందుకు ఐదు ప్రయోగశాలలను మంజూరు చేసినప్పటికీ, జిల్లాల్లో చిన్న, పెద్ద హోటళ్లు, రోడ్డు మార్జిన్ దుకాణాలు, టీ స్టాల్స్ వంటి దాదాపు 10 వేల వ్యాపార కేంద్రాలు ఉండగా వాటిని తనిఖీ చేయడానికి అవసరమైనంత మంది ఆహార తనిఖీ అధికారులు లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాజమండ్రిలో కల్తీ పాలు కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఆహార భద్రత శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు అదనపు సిబ్బందిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, ఆహార కల్తీపై కఠిన చర్యలు తీసుకుంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ముత్యాల బాబ్జి తెలిపారు.

## వాడపల్లి వార్షిక కళ్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెలలో జరగనున్న శ్రీ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాల నేపథ్యంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు సోమవారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన వారు భక్తుల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ప్రదేశాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. మహోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ఆలయంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను కూడా వారు పరిశీలించారు. ముఖ్యంగా వకుళామాత అన్నధాన భవన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ మనక్ 2025-26లో ఈదర విద్యార్థుల ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



భారత ప్రభుత్వం విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్‌స్పైర్ మనక్ 2025–26 కార్యక్రమానికి ఏలూరు జిల్లా నుంచి 100 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. అందులో ఆగిరిపల్లి మండలం నుంచి తొమ్మిది ప్రాజెక్టులు ఎంపిక కావడం విశేషం. ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ నుంచి మూడు ప్రాజెక్టులు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఎంపికైన విద్యార్థులు బి. జాహ్నవి (ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం), దాసరి అమూల్య (ఎనిమిదవ తరగతి), ఆర్. అఖిల్ సందేశ్ (తొమ్మిదవ తరగతి).ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించేందుకు రూపొందించిన జాతీయ స్థాయి పథకం. పాఠశాల స్థాయిలోనే కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. విద్యార్థుల విజయంపై ప్రధానోపాధ్యాయిని ఎస్.శారద హర్షం వ్యక్తం చేయగా, గ్రామ సర్పంచ్ దొండపాటి అనిత, పాఠశాల నిర్వహణ సంఘం అధ్యక్షుడు కంచర్ల అంజయ్య అభినందనలు తెలిపారు. మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులు ఐ. రామయ్య, హెచ్. అపర్ణలను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు.

## చిరుధాన్యాల సాగు విస్తరణకు కృషి చేయాలి

### ఎస్.కె. హబీబ్ భాషా



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

అగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ భాషా శాఖాపరమైన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ఉద్యాన, వ్యవసాయ రైతులకు చిరుధాన్యాల సాగుపై విస్తృత అవగాహన కల్పించి, వాటి సాగు విస్తీర్ణాన్ని పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు. అలాగే పంట నమోదు ప్రక్రియను శాతం 100 పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రైతుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి రైతుకూ అందేలా "ఫార్మర్ రిజిస్ట్రీ" ద్వారా ప్రత్యేక గుర్తింపు సంఖ్య (రైతు విశిష్ట సంఖ్య) జారీ చేస్తున్నట్లు చెప్పారు. అగిరిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఇంకా నమోదు చేయని రైతులందరినీ గుర్తించి, వీలైనంత త్వరగా విశిష్ట సంఖ్య నమోదు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటి పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చని వివరించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జె. భవాని మరియు అగిరిపల్లి మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్తా ఫౌండేషన్ సేవలు సామాజిక హితంలో విలువైనవి

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



నగరం లోని గుప్తా ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాలు పురస్కార ప్రదానోత్సవం ఏలూరులో వైభవంగా నిర్వహించారు.ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో మార్చి 1 2026 ఆదివారం గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరపు సామాజిక సేవా కార్యక్రమాల అమలు 'శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కార' ప్రదానోత్సవ వేడుక అత్యంత అమోఘంగా, కన్నుల పండువగా జరిగింది. సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖ రచయిత్రి పి. సత్యవతికి సాహిత్య పురస్కారాన్ని ముఖ్య అతిథి ఎమ్ అనిల్ కుమార్ గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మదుపల్లి మోహన్ గుప్త వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.తెలుగు సాహితీ రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖ రచయిత్రి పి. సత్యవతికి ఈ ఏడాది 'శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారాన్ని' అందజేశారు. సభా ప్రాంగణం ఆమె సాహితీ ప్రస్థానాన్ని కొనియాడుతూ కరతాళ ధ్వనులతో మారుమోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ఆదాయపు పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఎం. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. సమాజ సేవలో గుప్తా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని, సాహితీవేత్తలను గౌరవించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందుతుందని పేర్కొన్నారు.మరో ముఖ్య వక్త, కాలిఫోర్నియా ఆరియా యూనివర్సిటీ తెలుగు చైర్ ప్రొఫెసర్ చుందూరి మృణాళిని మాట్లాడుతూ..సత్యవతి రచనల్లోని లోతును, సామాజిక స్పృహను విశ్లేషించి, ఆమెకు ఈ పురస్కారం దక్కడం సముచితమని పురస్కార గ్రహీత పరిచయ కార్యక్రమంలో కొనియాడారు. అనంతరం పురస్కార గ్రహీత ఆమె స్పందన తెలియజేస్తూ శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారాన్ని అందుకోవడం నా ప్రయాణ మజిలీలో గొప్ప అరుదైన కీర్తిని పేర్కొన్నారు. నిర్వాహకుల సందేశం గుప్తా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మదుపల్లి మోహన గుప్తా మాట్లాడుతూ,తమ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, సాహితీ రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,సాహితీ ప్రియులు ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ఈ కార్యక్రమాల ఏర్పాట్లను గుప్తా సంస్థల ప్రతినిధి కే శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## వెదిరేశ్వరం, రావులపాలెంలో హౌస్ టాక్స్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

మండల పరిధిలో హౌస్ టాక్స్ వసూళ్లను పెంపొందించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఈరోజు వెదిరేశ్వరం, రావులపాలెం గ్రామాలలో హౌస్ టాక్స్ మొండి పద్దులు ఉన్న వారి ఇళ్లకు స్వయంగా వెళ్లి పన్నులు చెల్లించేందుకు అధికారులు అవగాహన కల్పించి ఒప్పించారు. అలాగే సంబంధిత గ్రామాలలో హౌస్ టాక్స్, నాన్–టాక్స్ వసూళ్లను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన కార్యాచరణ ప్రణాళికపై కార్యదర్శులు, సిబ్బందికి వివరించారు. పన్ను వసూళ్లలో వేగం పెంచడం, ప్రజలకు అవగాహన కల్పించడం, బకాయిలను తగ్గించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓలు వీరేష్, అమరనాద్, కార్యదర్శులు సబిత, ప్రసాద్‌తో పాటు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో పన్నుల వసూళ్లు మెరుగుపడేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.



## ర్యాలి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

–జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొందిన విపత్తి నవీన్ కుమార్.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ఆత్రేయపురం మండల ర్యాలి గ్రామ విద్యార్థులు ప్రతిభ చాటారు. తెలుగు భాష అవసరం, గొప్పతనం అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జూనియర్ విభాగం (6, 7 తరగతులు)లో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ర్యాలి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విప్పర్తి నవీన్ కుమార్ (6వ తరగతి) మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, వి. జాహ్నవి (7వ తరగతి) ద్వితీయ స్థానం పొందింది. అలాగే సీనియర్ విభాగం (8, 9 తరగతులు)లో అదే పాఠశాలకు చెందిన పి. ఓగేశ్వరి (9వ తరగతి) ప్రథమ స్థానం దక్కించుకోగా, జి. యామిని (8వ తరగతి) ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. విజేతలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురంలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై ప్రముఖుల సమక్షంలో సర్టిఫికెట్‌లు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ తల్లిదండ్రులు విప్పర్తి లక్ష్మీ, వెంకటేశ్వర్లను గ్రామస్తులు అభినందించారు. పోటీలో పాల్గొనేందుకు ప్రోత్సహించిన పాఠశాల హెడ్‌మాస్టర్ నంబూరి సూరిబాబు, తెలుగు ఉపాధ్యాయులకు నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు భాష ఉత్సవాల్లో వెదిరేశ్వరం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25, 2026న నిర్వహించిన తెలుగు భాష ఉత్సవాల్లో వెదిరేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆరవ తరగతి విద్యార్థులు తమలంపూడి సాహస్ర శ్రీ రెడ్డి, బండారు భావన కలిసి ప్రదర్శించిన "శ్రీకృష్ణ అర్జున్" నాటిక సంభాషణకు ప్రథమ బహుమతి (ప్రశంస పత్రం, షీల్డ్) అందుకున్నారు. అదేవిధంగా మార్చి 1, 2026న కిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన తెలుగు మహాసభల సందర్భంగా జరిగిన విశిష్ట వేషధారణ పోటీలలో అదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మారే గ్లోరిశ్రీ ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణతో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి సాధించి ప్రశంస పత్రం, రూ.3000 నగదు అందుకుంది. ఈ విజయంపై ఎంఈఓ–2 బి. శ్రీనివాస్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. మురళీకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ మారే సుబ్బాయమ్మ, ఫస్ట్ అసిస్టెంట్ ఎస్. రాంప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు బీర ప్రసన్నకుమారి, గోలి సత్యవతి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అంతర్జాతీయ సదస్సులో లిడియా ఫార్మసీ విద్యార్థులకు మొదటి బహుమతి



ప్రజాభూమి ప్రతినిధి–భీమవరం

భీమవరం కేజీ ఆర్ ఎల్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో లిడియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు ప్రతిభ చాటారు. బి.ఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న మహమ్మద్ మోఫిజుర్ రెహమాన్, బొరుసు వీర లోకేష్ పోస్టర్ విభాగంలో మొదటి బహుమతి సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పరిశోధనా దృక్పథం వల్ల ఈ గౌరవప్రదమైన విజయం సాధ్యమైందన్నారు. సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్ విద్యార్థుల ప్రతిభకు అభినందనలు తెలియజేస్తూ ఇలాంటి విజయాలు ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి. రాజేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థు ల జ్ఞానం, పరిశోధనా సామర్థ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. మనోహర్ బాబు ఫార్మసీ రంగంలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు ముందుండాలని సూచించారు. ఈ విజయం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని అధ్యాపక బృందం పేర్కొంది.

## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి అన్నదానం పథకానికి భక్తుల విరాళం

–ఐఏఎస్ అధికారికి ఆలయ మర్యాదలు.




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం ర్యాలి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. గుడివాడకు చెందిన సీతంరాజు వెంకటరమణ, శేష శైలజ దంపతులు స్వామివారిని దర్శించుకుని ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి రూ.5,000 విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా పూర్వపు దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్, ఐఏఎస్ అధికారి పి. సుందర్ కుమార్ స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి ఆశీర్వచనం చేయించి, శేషవస్త్రం, స్వామివారి చిత్రపటంతో సత్కరించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం 03 మార్చి 2025

## అధిక పరీక్ష ఫీజు వసూలు చేయడం తగదు

### -కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వలు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు పదవ తరగతి విద్యార్థుల నుండి అధిక పరీక్ష ఫీజు వసూలు చేస్తున్నారని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావాలి ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 ఉంటే పలు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు రూ.500 నుండి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షల ఫీజుకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ వసూలు చేశారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు రూ.125 అయితే హిందూపూరశీ పట్టణంలో ఉన్న పలు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి ఒక్క విద్యార్థి నుండి రూ.500 నుండి రూ.1500 వరకు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసిన కార్పొరేట్ విద్యాసంస్థల పైన క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు రూసం విషయంపైన ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువ వసూలు చేసిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి కోరారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసిన యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రతి ఒక్క విద్యార్థికి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా మిగతా ఫీజులు వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు దిలీప్ కుమార్, అనుదీప్, మురళి, అనిల్, సోమశేఖర్, అజయ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం


తిరుమల పుణ్యక్షేత్రంలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యదర్శనాన్ని పొందాం అన్నారు. అనంతపురం పార్ల మెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సోమవారం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలని, ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించానన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారు రవి శంకర్, మూల వెంకటేశ్వర్ రెడ్డి, బంధువుకు రాజా, తలారి లవ్ కుమార్, మిద్దె నరసింహులు, ముత్యాల శివప్రసాద్, జగన్, సురేష్, సాయి కుమార్, తదితరులు దర్శించుకున్నారు.

## పారిశ్రామికవాడలో విద్యుదాఘాతం

### -పేపర్ ఫ్యాక్టరీలో మంటలు

### -సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది

### -రూ.లక్ష నష్టం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలోని ఎస్.సడ్లపల్లి పారిశ్రామికవాడలో ఉన్న ఓ పేపర్ ఫ్యాక్టరీలో సోమవారం మధ్యాహ్నం విద్యుదాఘాతం కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ లోపం వల్ల యంత్రాల వద్ద మంటలు చెలరేగినట్లు సమాచారం. దీంతో ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో యంత్రాలకు, ముడి సరుకుకు కొంత నష్టం వాటిల్లినట్లు ఫ్యాక్టరీ యజమాని సుధాకర్ పేర్కొన్నారు. ప్రమాదం కారణంగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ వ్యవస్థలో లోపాలపై అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

## శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయానికి పంచలోహ ఉత్సవమూర్తి విగ్రహం సిద్ధం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు పట్టణము శ్రీకాళహస్తి మార్గంలో భక్తుల పూజలు అందుకుంటున్న శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధిత నిర్వాహకులు ఉత్సవమూర్తి ఆంజనేయస్వామి విగ్రహాన్ని సిద్ధం చేశారు.ఏప్రిల్ 2వ తేదీన హనుమాన్ జయంతి ఆలయంలో ఘనంగా నిర్వహించడంతోపాటు ఉత్సవ మూర్తిని పట్టణంలో ఊరేగించడానికి ఆలయనిర్వాహకులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే పంచలోహాలతో ఆంజనేయస్వామి విగ్రహాన్ని తెప్పించారు.ఆలయ నిర్వాహకులు,ధర్మకర్త నాగభూషణం సొంత నిధులతో పాటు దాతలు నుంచి కూడా కొంత విరాళాలను సేకరించి పంచలోహ ఆంజనేయస్వామి విగ్రహాన్ని తెప్పించడం జరిగింది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 2వ తేదీ హనుమాన్ జయంతి రోజున పంచ లోహాల ఆంజనేయస్వామి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించనున్నారు.అనంతరం పట్టణంలో ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని ఊరేగించనున్నారు. ఆంజనేయుడు భక్తిశక్తి,నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిరుస్తారని భక్తుల నమ్మిక. హనుమాన్ జయంతి రోజున ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల కష్టాలు తొలగిపోతాయని భయం ప్రతికూల శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

# రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి

### -వినికిడి లోపం ఉన్న మూగ, బధిర చిన్నారులు శస్త్రచికిత్సలను ఉపయోగించుకోవాలి: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

వినికిడి లోపం ఉన్న పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి ఉచితంగా చేస్తున్న కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఈనెల 3వ తేదీన ప్రపంచ శ్రవణ దినోత్సవం (ఔశీతీశ్రీ\ ఎముఞితీఅఅస్త్ర ఋఖ) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి చేయగా, శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న చిన్నారులకు కిట్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద సవేరాలో 50కి పైగా మూగ, బధిర చిన్నారులకు అత్యాధునిక 'కాక్లియర్ ఇంప్లాంట్' సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ఖరీదైన సర్జరీలను ప్రభుత్వ సహకారంతో పూర్తి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా అర్హులైన పిల్లలను గుర్తించి, వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, తద్వారా వినికిడి యంత్రం సహాయం లేకుండానే సహజంగా వినగలిగే శక్తిని కల్పిస్తున్నారన్నారు. మూగ, బధిర చిన్నారులు ఎవరైనా సంప్రదించినా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సవేరా హాస్పిటల్ సిఈఓ సిద్ధారెడ్డి, ఈఎన్టి స్పెషలిస్ట్ డా.రాఘవేంద్రరెడ్డి, పీఆర్ గిరి, సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా కుందుర్పి మండలంలోని బసాపురం గ్రామంలో ఆదివారం ఉన్నత పాఠశాల నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. క్రీస్తు శేషులు బి కే ప్రమీలమ్మ, మాజీ విఆర్ఓ బి కే రామలింగారెడ్డి గార్ల జ్ఞాపకార్థం ఉచిత మేగా క్యాంపు నిర్వహించడం జరిగినది. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో స్వామి వివేకానంద మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ శాంతకుమారి, హైకోర్టు అడ్వకేట్ మల్లారెడ్డి సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా కీళ్లు ఎముకలు, నడుమునొప్పి, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలు కార్మికులు, ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఈ వైద్య శిబిరానికి నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులు రామిరెడ్డి శ్రీనివాస్ ఆధునిక పరిసరాలతో పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు, ఎక్ రే లు, తీసి సలహాలు అందించారు. శస్త్ర చికిత్సకు అవసరమయ్యే రోగులను గుర్తించి తదుపరి చికిత్సకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద మిషన్ ట్రస్ట్ ఫౌండర్ బి.కె శాంతకుమారి మాట్లాడుతూ సమాజసేవే పరమధర్మం అనే సందేశం తో స్వామి వివేకానంద ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకొని కళ్యాణదుర్గం ప్రాంతంలో ప్రతి నెల ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తర్వాత ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బి కే మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం గా ఉన్నప్పుడే కుటుంబం సమాజం అభివృద్ధి ఆర్థికంగా బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో వందలాది మంది రోగులు నమోదు చేసుకుని సేవలు పొందగా స్థానిక ప్రముఖులు సామాజిక కార్యకర్తలు యువకులు స్వచ్ఛందంగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య బృందం వాలంటీర్లకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 301 వైద్య పరీక్షలు చేయించుకొని ఉచిత మందులను పొందారన్నారు. ఆరోగ్య సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలిచిన ఈ మెగా వైద్య శిబిరం ప్రజల్లో విశేష స్పందన రేకెత్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణమరాజు, కృష్ణమూర్తి, బీవీ రెడ్డి, గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరం విజయవంతం కావడానికి మార్గదర్శకులు అయ్యారన్నారు.

# తపాలా పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

### -తపాలా కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. అర్హులకు పథకాలు అందాలంటే తప్పనిసరిగా ఆయా పథకాలపై అవగాహన ఉండాలన్నారు. సోమవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు విభాగాలను ఆయన నిశితంగా పరిశీలించారు. తపాలా కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న పొదుపు పథకాలు, ఆధార్ నమోదు కేంద్రం, రిజిస్టర్డ్ పోస్ట్ సేవలను కలెక్టర్ తనిఖీ చేసి వివరాలను సూపరింటెండెంట్ రెడ్డి భాషాతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా తపాలా కార్యాలయం వచ్చిన వినియోగదారులతో సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరవ చేయాలని, ముఖ్యంగా సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి తోడు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద వచ్చే పార్సిల్ సకాలంలో డెలివరీ చేయాలని, వాటి డేటాను భద్రపరచాలని, ఆ డేటా ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. అనంతరం తపాలా కార్యాలయంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేష్, తపాలా ఇన్స్ పెక్టర్ విమల్ కుమార్, పోస్టుమాస్టర్ మార్కండేయతో పాటు రెవెన్యూ, తపాలా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీవి రౌండ్ టేబుల్ డ్రామాలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్
- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగనే..
- ఆనాడే ఇదే విషయమై వైసీపీ శ్రేణులు నిలదీయాల్సింది...
- రాయలసీమ ద్రోహి జగన్..
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు రమ్మంటున్నాజగన్ బ్యాచ్ రావడం లేదు..
- సభ నుంచి భయపడి పారిపోతున్నారు
- సీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రేయింబవళ్ల కృషి : మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,పెనుకొండ/శ్రీసత్యసాయి : 'కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడు... ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫలమైంది... 2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు.... ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేది..' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణమని, రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎంచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. వారి రౌండ్ టేబుళ్ల సమావేశాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమయ్యారన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయకులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథకానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచిపోయాయన్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్... రాష్ట్రంలో మరో మూడేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు.

**ఆనాడే జగన్ ను నిలదీసి ఉండాల్సింది...**

జగన్ అవినీతి, అసమర్థ నిర్ణయాల వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇదే విషయమై ఆనాడే జగన్ ను రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు నిలదీయాల్సి ఉండాల్సిందన్నారు. జగన్ తీరుతో రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆనాడు పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలంటూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. వైసీపీ నాయకుల చేష్టలను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుందంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి...**

రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 2014-19 మధ్య రాయలసీమ తాగు, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు వెచ్చించారని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ... అయిదేళ్లలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రూ.3,870 కోట్లతో హంద్రీ-నీవా కాలువను అభివృద్ధి కుప్పం వరకూ సాగు నీరందించామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక, పర్యాటక హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. ఇందుకు కారణం సీఎం చంద్రబాబు విజనేనని మంత్రి సవిత కొనియాడారు.

**చర్చకు భయపడి పారిపోతున్న వైసీపీ**

ప్రజా సమస్యలపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా జగన్ గాని, ఆయన పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ అయిదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలో చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అసెంబ్లీకి రావాలని, పద్ధతిగా మీకు రావాల్సిన సమయం కేటాయిస్తామని చెప్పినా వైసీపీ నేతలు శాసనసభకు రావటంలేదన్నారు. శాసనమండలికి వస్తున్నా సభ జరగనీయకుండా, క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పినా, భయపడి సభ నుంచి పారిపోతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలపై మంత్రి మండిపడ్డారు. 2026-27 నూతన బడ్జెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యం కలిగించేలా కేటాయింపులు చేశారన్నారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

### -- జేఈవో వి. వీరబ్రహ్మం

ప్రజాభూమి ప్రతినిధి,ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్చి 26న అంకురార్పణ, మార్చి 27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం, కళ్యాణ వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను జేఈవో అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు.

# రాష్ట్రానికి బిజెపి ఒక శనిగ్రహం- వైకాపా టీడీపీలు రాహుకేతువులు

### రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపి, వైకాపా, టీడీపీలకు లేదు.

### బిజెపి, వైకాపా,టిడిపిలు రాష్ట్రానికి ద్రోహం, మోసం, అన్యాయం చేశాయి- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ:
రాష్ట్రానికి బిజెపి ఒక శని గ్రహములా,వైకాపా, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ పై మూడు పార్టీలు రాయలసీమకు తీరని ద్రోహం, మోసం,అన్యాయం చేశాయని,ఆ మూడు పార్టీలకు రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తులసి రెడ్డి అన్నారు. 1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు ఈ రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాల్సి ఉండగా పై మూడు పార్టీల కారణంగా ఆ రెండింటిలో ఒకటే కూడా రాయలసీమలో ఏర్పాటు కాలేదు అన్నారు. ప్రత్యేక హోదా అటు రాయలసీమకు ఇటు మొత్తం రాష్ట్రానికి సంజీవని లాంటిది. ఇది రాష్ట్ర హక్కు.ప్రత్యేక హోదా వచ్చి ఉంటే ఈపాటికి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర ఉండేది. పై మూడు పార్టీల కారణంగా ప్రత్యేక హోదా అమలు కాక అటు రాయలసీమ, ఇటు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయాయి. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము కేంద్ర ప్రభుత్వము రాయలసీమకు, ఉత్తరాంధ్ర జిల్లాలకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాల్సి ఉండగా పై మూడు పార్టీల కారణంగా ఈ నిధులు రాలేదు.ఆ విధంగా రాయలసీమకు, ఉత్తరాంధ్రకు పై మూడు పార్టీలు అన్యాయం చేశాయి. విభజన చట్టంలో 13వ షెడ్యూల్డ్ ప్రకారము కేంద్ర ప్రభుత్వం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కడప జిల్లాలో సమీకృత ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాల్సి ఉండగా 11 సంవత్సరాలు దాటిన అతీగతీలేదు.ఈ విధంగా పై మూడు పార్టీలు రాయలసీమకు ద్రోహం చేశాయి. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం 2008 - 2009 రైల్వే బడ్జెట్ లో కడప -రాయచోటి - మదనపల్లి బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసి మొదటి పేజ్ లో కడప నుంచి పెండ్లి మర్రి వరకు లైన్ పూర్తి చేయడం జరిగింది.కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్ట వనులు నిలిచిపోయాయి.ఆ విధంగా పై మూడు పార్టీలు రాయలసీమకు ద్రోహం చేశాయి. రాయలసీమలో ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన తెలుగుగంగా, గాలేరు నగిరి, హంద్రీనీవా ప్రాజెక్టులు నిధులు లేని కారణంగా గత 11 సంవత్సరాలుగా నత్తనడక సాగుతూ ఉండడం దురదృష్టం. అన్నమయ్య జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు 2021లో కొట్టుకుపోయినప్పటికీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. కృష్ణానది యాజమాన్యం బోర్డ్ కార్యాలయాన్ని తెలంగాణలోని హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి, రాయలసీమకు ఇప్పటివరకు తరలించకపోవడం శోచనీయం. ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ఆల్మట్టి ఎత్తును పెంచుతూ ఉంటే,తెలంగాణ ప్రభుత్వం ఏ అనుమతులు లేకుండా పాలమూరు - రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తూ ఉంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా,టీడీపీ పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం అత్యంత దురదృష్టకరమని తులసి రెడ్డి అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి 2020 అక్టోబర్ 29న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే విధించగా స్టేట్ ఎత్తివేతకు అటు వైకాపా ప్రభుత్వం, ఇటు టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేయకపోవడం గర్హనీయమని తులసి రెడ్డి అన్నారు. అందువల్లనే రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు అటు బిజెపి కి గాని, ఇటు వైకాపా, టిడిపిలకు గాని ఏ మాత్రం లేదని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు.

# పేద విద్యార్థులకు వరం - విద్యాహక్కు చట్టం

### - కార్పొరేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె
పేద విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) ఒక గొప్ప అవకాశం అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్య ప్రతి బాలుడి ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. నాణ్యమైన కార్పొరేట్ విద్య కేవలం సంపన్నులకు మాత్రమే పరిమితం కాకుండా, పేద విద్యార్థులకు కూడా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. 2026--27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పూర్తిగా ఉచితంగా విద్యాభ్యాసం కొనసాగించవచ్చని చెప్పారు. ఒకసారి ప్రవేశం పొందిన విద్యార్థులు తదుపరి తరగతులకు స్వయంచాలకంగా పదో తరగతి వరకు కొనసాగుతారని వివరించారు. విద్యాహక్కు చట్టం ప్రయోజనాలను ఎక్కువ మందికి చేర్చేందుకు సంబంధిత అధికారులు గ్రామ, మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని గాలి హరిప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, నాయకులు ఎర్రబోయిన రవి, పుష్పలత, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కడపలో జనసేన 'ఉద్యమి' సభ్యత్వాల ప్రభంజనం

### 2000 సభ్యత్వాలతో జి.వి. రమణ రికార్డు



ప్రజాభూమి, కడప: జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం కడప నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో కొనసాగుతోంది. జనసేన నాయకుడు జి.వి. రమణ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మార్చి 10వ తేదీ వరకు గడువు ఉండగానే, జి.వి. రమణ ఇప్పటికే 2000 సభ్యత్వాల చేరువలో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి, పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన నాయకత్వ లక్షణాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజల నుండి లభిస్తున్న విశేష స్పందన పట్ల జి.వి రమణ హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు.

## అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఒంటిమిట్ట సీఐ హెచ్చరిక



ప్రజాభూమి, ఒంటిమిట్ట: అనుమతులు లేకుండా బాణసంచా విక్రయించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు మండలాల్లోని కిరాణా షాపుల్లో ఎటువంటి లైసెన్సులు లేకుండా టపాసులు అమ్మడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన కొన్ని అగ్ని ప్రమాదాలు మరియు ఇతర సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని, కిరాణా షాపుల యజమానులు పోలీసులకు సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో అనుమానిత దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని సీఐ ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఎస్.పి.బి.వి.డి. సభ హైస్కూల్‌లో ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ




ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1, పార్వతీపురంలో వున్న ఎస్.పి.బి.వి.డి. సభ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంఈఓ శంకరయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల పూర్వ విద్యార్థి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ తాతిరెడ్డి సుధాకరరెడ్డి ఫోన్ సందేశం ద్వారా మాట్లాడుతూ.. తాను ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉండటానికి ఈ పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణే కారణమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఆయన రూ. 7,000/- ఆర్థిక సాయం ప్రకటించారు. పాఠశాల కరెస్పాండెంట్ మరియు హెడ్ మాస్టర్ ఎం.డి. మధుసూదన్ తన సొంత ఖర్చుతో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని (ప్యాడ్‌లు, పెన్నులు, ఫైల్స్) పంపిణీ చేశారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కె. లక్ష్మీ సాహిత్య, పి. జలజ, సి. గౌరీలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నలంద కరెస్పాండెంట్ వెంకటసుబ్బయ్య, హాస్టల్ వార్డెన్ రాజు నాయక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మధ్యాహ్నం విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో వేడుకలు ముగిశాయి.



## రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడి ప్రమాణస్వీకారానికి తరలిన సిద్దవటం నేతలు






ప్రజాభూమి, సిద్ధవటం: రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు సోమవారం మదనపల్లె వేదికగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సిద్ధవటం మండలం నుండి తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య ఆధ్వ ర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తొలుత రాయచోటిలోని సుగవాసి ప్రసాద్ బాబు నివాసానికి చేరుకున్న సిద్ధవటం శ్రేణులు, ఆయనను కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాయచోటి నుండి వందలాది వాహనాలతో కూడిన భారీ కాన్వాయ్‌తో నాయకులు మదనపల్లెకు బయలుదేరారు. మదనపల్లెలోని రామతులశమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదిక వద్దకు చేరుకోగానే కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, నినాదాలతో హోరెత్తిం చారు. ఉత్సాహభరిత వాతావరణంలో సుగవాసి ప్రసాద్ బాబు పార్లమెంటరీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, మాజీ మండల సింగల్ విండో అధ్యక్షులు సుధా మురళి, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ మోహన్ నాయుడు, మైనారిటీ నేత సత్తార్ బాషా, సీనియర్ రిపోర్టర్ పూల బాబు, టిడిపి నేత పుత్తా ఎల్లయ్య, రావుల సుబ్బారెడ్డి, కూటమి నాయకులు అవ్వారు రవిశంకర్, గూండ్ల నాగేంద్ర, పుత్తా శివానంద, నాగిపోగు రామయ్య, గంగుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో జోరుగా జనసేన సభ్యత్వ నమోదు

### 3వేలమైలురాయికి చేరువలో అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, రాజంపేట: జనసేన పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జనసేన ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజంపేట నియోజకవర్గంలో అత్యంత ఉత్సాహంగా కొనసాగుతోంది. పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ నేతృత్వంలో పార్టీ శ్రేణులు గ్రామగ్రామాన పర్యటిస్తూ సభ్యత్వాలను నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సభ్యత్వాల సంఖ్య 3,000 మైలురాయికి చేరువలో ఉండటం విశేషం. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, ఈ నెల 10వ తేదీ వరకు ఈ డ్రైవ్‌ను ముమ్మరంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు -సిద్ధవటం ఎస్సై హారిక



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సిద్ధవటం ఎస్సై హారిక హెచ్చరించారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలో కోడి పందేలు, జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులు ప్రవర్తించాలని, ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**- నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే లక్ష నిర్ధారణ అవసరం**
**- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్. వి.వి.లక్ష్మీనారాయణ**



ప్రజాభూమి, వేంపల్లె
విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం స్థానిక పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్య నిర్ధారణ అవసరమని తెలిపారు. రోజువారీ ప్రణాళికతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పరీక్షల సమయంలో భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకుంటే అవే జీవితాంతం మార్గదర్శకమవుతాయని అన్నారు. మంచి ఫలితాలే ఉన్నత విద్యకు పునాది అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు సుదర్శన్, రామ్మోహన్, మున్నా, యాస్మిన్, సంధ్యారాణి తదితరులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి




ప్రజాభూమి పోరుమామిళ్ల :
విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించిన ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కలసపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి బాగా చదివి మంచి మార్కులు సాధించి పుట్టిన ఊరికి తల్లిదండ్రులకి అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని పాఠశాల యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమణ,ఆల్ ఇండియా ఎలిమెంటరీ స్కూల్ యూనియన్ సెక్రటరీ రమణారెడ్డి, కలసపాడు ఎస్.టి.యు. ప్రెసిడెంట్ సత్య నారాయణ ఉపాధ్యాయులు సత్యనారాయణ తోట ప్రసాద్, రమణారెడ్డి, గఫర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుబ్రమణ్యం, సతీష్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు- జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని సాయినగర్ లో వెలసిన శ్రీ దుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ, ఆలయ వ్యవస్థాపకుడు ఎమ్. రవికుమార్ రెడ్డి వెల్లడించారు. మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు మహోత్సవాలకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేద పండితుల నేతృత్వంలో వివిధ విశేష, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, విగ్రహా, ప్రాణ ప్రతిష్టలతో పాటు పార్వతీ పరమేశ్వరుడి కళ్యాణోత్సవం, అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే తన సతిమణి మాజీ సర్పంచ్ రాధిక రెడ్డి సంకల్పంతో ఆలయాన్ని నిర్మించారని వివరించారు. భక్తులు ఈ మహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు.

## భారత్ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ మృతి

### చాలా బాధాకరం మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
భారత్ కమ్యూనిస్ట పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ పంచాయతీ రాజ్ అండ్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటినుండి భారత్ కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి. నిస్వార్థ ప్రజా సేవకునిగా బద్వేల్ నియోజకవర్గం లో గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అబ్దుల్ ఖాదర్ చనిపోవడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులను పరిమర్శించి మనో ధైర్యంగా ఉండాలని కోరారు

## కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు

ప్రజాభూమి, సిద్ధవటం: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అటవీ క్షేత్ర అధికారి కళావతి పేర్కొన్నారు. సిద్ధవటంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు, రజిత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఆమె, చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ వినోద్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 03 మార్చి 2025

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల పై జిల్లా సదస్సును జయప్రదం చేయండి

## కరపత్రాల ఆవిష్కరణలో నేతల పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్ రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వ వైఖరి పై దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 9 వ తేదీన శ్రీకాళహస్తి లో జరిగే జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం శ్రీకాళహస్తి అంబేద్కర్ భవన్ లో జిల్లా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు సామాజిక న్యాయం వెనుకబడిన వర్గాలకు ఉపాధి కల్పన కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించడం లేదని ఆయన విమర్శించారు అణగారిన వర్గాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలు రాష్ట్రాలు సంఘాలు కోరుతున్నాయి అందులో కర్ణాటక హర్యానా రాష్ట్రాలు స్థానిక అభ్యర్థులకు ప్రవేట్ రంగాల లో ఉద్యోగాల్లో 75% రిజర్వేషన్ కల్పించే బిల్లులను కూడా తెచ్చాయి మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు ఓబీసీలకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం చేసిన తప్పే ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది గత ప్రభుత్వం రద్దు చేసిన 28 సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధించాల్సి ఉండగా కనీసం ఆ ధ్యాస కూడా లేకుండా దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు దళిత గిరిజన హక్కులు నిధులు సద్వినియోగం చేసుకోవడానికి దారి మళ్లించిన నిధులను తిరిగి మళ్ళీ సాధించాలంటే దళిత హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయిలో జరుగుతున్నటువంటి సదస్సుకు జిల్లాలో ఉన్నటువంటి యావన్మంది దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదలు పాల్గొని సదస్సును జయప్రదం చేయవల సిందిగా కోరారు. ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య మాట్లాడుతూ ప్రైవేట్ రంగ సంస్థలు 85 శాతానికి విస్తరించడం వల్ల ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది విద్య ఆరోగ్యం మౌలిక సదుపాయాలు మరియు స్వయం ఉపాధి కల్పనకు 40% నిధులు వినియోగించాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు చేయకపోవడం దారుణం అన్నారు. శ్రీసిటీ లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని అలాంటి పరిశ్రమల పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలో 9వ తేదీన జరిగే జిల్లాస్థాయి సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జేవీ ప్రభాకర్ కరువది సుబ్బారావు ఎస్వీ యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి సవరయ్య ప్రొఫెసర్ మురళీధర్ జాతీయ సంస్కృత విద్యాలయం ప్రొఫెసర్ పి వెంకట్రావు డాక్టర్ మేడికొండ ప్రసాద్ రావు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు తదితరులు పాల్గొంటున్నారు. కావున దళిత గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయగలరని కోరుతున్నాము ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆర్ బలరాం, జిల్లా నేతలు జె తులసీ రాజన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆర్ గోపి, యం శివ కుమార్, పులి శ్రీకాంత్, చందమామల కోటయ్య ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సి చారులత తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్ లోక్ సత్తా పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షుడు, అడ్వకేట్, దివంగత టి. లోకేష్ బాబు 8వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు విచ్చేసిన భక్తులకు ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోకేష్ బాబు సోదరుడు, స్మాట్స్ కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, సభ్యులు అజార్ తదితరులు పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా భక్తులకు సేవ చేయడం ద్వారా లోకేష్ బాబు సేవాస్ఫూర్తిని స్మరించుకున్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి పెరిమిడి రఘు కి ఘన సన్మానం

**– శ్రీ సంకల్ప' భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సత్కారం**

**– కార్మికులకు అండగా నిలిచే వ్యక్తి రఘు: యూనియన్ నేతలు**





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్: ఏపీడబ్ల్యూజేఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పెరిమిడి రఘు ను శ్రీ సంకల్ప భవన నిర్మాణ కార్మిక యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఆయనను దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గత అనేక ఏళ్లుగా రఘు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల స్పందిస్తూ, తమకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. కార్మికులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటూ తోడునీడగా నిలుస్తున్నారని, ఆయన చూపించే ఆప్యాయత తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. తమ వంతు సహాయం అందిస్తూ కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న రఘుకు కీలక పదవి దక్కడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్. సురేష్ వైస్ ప్రెసిడెంట్. దివాకర్ సహాయ వైస్ ప్రెసిడెంట్. గురునాథం ట్రెజరీ. సోషల్ మీడియా. రమేష్ సెక్రటరీ. కుమార్ జాయింట్ సెక్రెటరీ. గురవయ్య, సంయుక్త కార్యదర్శి రమణయ్య,సలహా కమిటీ అధ్యక్షులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించడం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి–జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

పిజిఆర్ ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అర్జీదారుల ఫిరోధులను నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కా. రాజేంద్రన్ ,డిఆర్ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్ లతో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో , చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, అర్బన్ ఎమ్మార్వో , కులశేఖర్, రూరల్ ఎంఆర్ఓ కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు,

మొత్తం : 62 – రెవిన్యూ మరియు సర్వే శాఖ 28, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 4, డీఈవో 2, డిఆర్డిఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 3, డ్వామా 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులు కు కూటమి ప్రభుత్వం వడ్డీలు కట్టుకుంటూ రాష్ట్ర పాలన సాగిస్తుందని యువగళంలో ఇచ్చిన హామీలను, అలాగే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పాలన సాగిస్తున్నామని, ఎన్నికల ప్రచారం లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు, సూపర్వైజర్లకు, సిడిపిఓ ల సమస్యలను కూటమి ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని కొద్దిగా సమయం పడుతుందని కచ్చితంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు దఫాలుగా జీతాలు కూడా పెంచామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గ్రహించి కూటమి ప్రభుత్వానికి కొద్దిగా సమయం ఇస్తే ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకు తోట రమేష్, సుధాకర్ రెడ్డి, రైతు సేవా సంఘం చైర్మన్ ఏజి కిషోర్, చిట్టేటి పెరుమాళ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడండి....

- ఎస్వీ నగరవనం నందు వాకర్స్ కు ప్రవేశ రుసుము రద్దు చేయాలి- వాకర్స్ అసోసియేషన్
- డి ఎఫ్ ఎం మొండివైఖరితో వాకర్స్ అలిపిరి రోడ్లో రాస్తారోకో





ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి తిరుపతి ఎస్ వి నగరవనం నందు వాకర్స్ కు ప్రవేశ రుసుము చెల్లించాలని నోటీసు బోర్డు పెట్టడం జరిగింది. దీనిని నిరసిస్తూ డిఎఫ్ఓ కి, తిరుపతి కమిషనర్ , కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఒక నెల రోజుల పాటు ప్రవేశ రుసుము లేకుండానే లోపలికి అనుమతించారు. మళ్లీ గత నెల ప్రవేశ రుసుము చెల్లించిన వారికి మాత్రమే అనుమతిస్తామని చెప్పిన వెంటనే మళ్ళీ డి.ఎఫ్.ఓ ని కలవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ లోపల అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండాలంటే అందరికీ గుర్తింపు కార్డులు ఉండాలి కావున మీరు అందరివి ఆధార్ కార్డులు ఫోటోలు తీసి ఇస్తే కట్టని వారికి ఉచితంగా ఐడి కార్డులు ఇస్తామని తెలియజేశారు. మళ్లీ ఈరోజు ప్రవేశ రుసుము లేనిదే అనుమతించబడదని గేటు వేసేయడం జరిగింది. దీని నిరసిస్తూ వాకర్స్ అందరూ రోడ్డుమీద బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీధర్,జయ కుమార్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, గేట్ విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయ చంద్ర, ఐద్వా జిల్లా కార్యదర్శి పి సాయి లక్ష్మి, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు సురేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం నరేంద్ర ప్రసంగించారు. తిరుపతిలో ఎక్కడ ఏ పార్కు నందు వాకర్స్ కు రుసుము వసూలు చేయడం లేదు కానీ దివ్య గ్రామంలో మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గం. తిరుపతిలో ఉన్న ప్రజల ఆరోగ్యం కాపాడడానికి దివ్యరామం ఉంది. అక్కడికి పాదాచార్యులు నడక కోసం వెళుతుంటారు. అహ్లాదకరమైన వాతావరణం ఉంది మంచి గాలి మంచి వాతావరణం ఉన్నది. అలాంటిది నగరవాసులకు దక్కకుండా డియఫ్ఓ వ్యవహరించడం సరికాదన్నారు. ఎస్వి దివ్యరామంలో బయట ఉన్న కాంపౌండ్ స్థలంలో వెహికల్స్ పెట్టడానికి టెండర్ లేకుండా బయట ఉన్న హోటల్స్ కు ఆ స్థలాన్ని అద్దెకు ఇవ్వడం జరిగింది... జంతువులను సంరక్షించాల్సిన అధికారులు ఆ వనం నుంచి జంతువులు బయటకు వస్తుంటే రోడ్డుమీద చనిపోతున్నాయి... వాటిని పరిరక్షించలేదు.. దివ్య రామం లోపల ఉన్న విలువైన ఎర్రచందనాన్ని దొంగలు తస్కరిస్తుంటే దాన్ని కాపాడలేదు.... ఎక్కడ చూసినా ట్రాక్ గుంతల మయం ఉంటే దానికి మట్టి పోయలేదు దాన్ని కాపాడలేదు... ఇలా అనేక రకాలైన సమస్యలు ఉన్నాయి . వీటన్నిటిని డిఎఫ్ ఓ దృష్టికి తీసుకెళ్లాం...అయినా తిరుపతి ఎస్వి నగరవణంలో ప్రవేశ రుసుము చెల్లింపు మీద మాట మారుస్తున్న రకరకాలుగా డీఎఫ్ఓ మాట్లాడుతూ వాకర్స్ మనోభావాలను దెబ్బతీస్తున్నారని, ప్రవేశ రుసుము చెల్లించేది లేదని తెలియజేశారు. ఈ ధర్నా కారణంగా అలిపిరి రోడ్డు మార్గం మూసివేయడంతో ట్రాఫిక్ ఇబ్బంది కలిగింది. దీంతో అలిపిరి సీఐ రామకిషోర్ అక్కడికి వచ్చి డిఎఫ్ఓ తో మనమందరం చర్చించి సమస్య పరిష్కరించుకుందామని అందుకు సహకరిస్తామని ధర్నాను విరమించాలని కోరడంతో విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి నగరవనం వాకర్స్ అందరూ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలి

**- జర్నలిస్టులు క్వాలిటీ తో క్లారిటీ గా ఉన్న వార్తలు రాయాలి**

**-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ సుమిత్ కుమార్**



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: జర్నలిస్టులు క్వాలిటీతో క్లారిటీ గా ఉన్న వార్తలను సమాజానికి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం అనంతరం పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో2026 – 27వ సంవత్సరానికి సంబంధించి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు రాసే వార్తలు క్వాలిటీ తో క్లారిటీ గా ఉన్న వార్తలను సమాజానికి ఇవ్వాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. నిజనిజాలని పరిశీలించుకొని నిర్భయంగా వార్తలు రాయాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం మేరకు జిల్లాలో తొలి విడతగా 261 మందికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఆర్టీసీ వారికి కూడా జాబితా పంపడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ డిడి, చీ. వేలాయుధం, ఐహెచ్ కమిటీ మెంబర్ వై కాళేశ్వర్ రెడ్డి, ఆంధ్రజ్యోతి బ్యూరో కరీముల్లా, సాక్షి ప్రతినిధి టి శివ ప్రసాద్, ఈటీవీ ప్రతినిధి సి ఆర్ నరేష్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేటమిట్ట సోషియల్ టీచర్ మచ్చా రాజేశ్వరికి "మహిళా కీర్తిరత్న"జాతీయ పురస్కారం..!



ప్రజాభూమి ప్రతినిది, చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల పంచాయతీ భారతం మెట్టలో కాపురం ఉంటున్న మచ్చా రాజేశ్వరికి 'మహిళా కీర్తిరత్న' జాతీయ పురస్కారం లభించింది. ఈమె పేటమిట్టలోని మంగళ్ విద్యాలయంలో సోషల్ టీచర్ గా పనిచేస్తున్నారు. ఈమె సేవలను గుర్తించి సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంస్థ ఈ మేరకు మచ్చా రాజేశ్వరికి అవార్డుకు ఎంపికైనట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం ఆహ్వాన పత్రిక పంపినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఆమెను ప్రశంసిస్తున్నారు. తనకు ఈ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనను ప్రోత్సహించే కుటుంబ సభ్యులకు,బంధువులకు,శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 3వ తేదీన విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయం ఆవరణలో జరగబోయే మహిళా దినోత్సవ వేడుకల్లో అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు.

# నగలు కోసం వృద్ధురాలు హత్య

**100 గ్రాములు పైగా బంగారు నగలు కాజేసిన దుండగులు.**

**వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరవపల్లె వీధిలో ఘటన.**

**టీటీడీలో రిటైర్డ్ అయిన కె. లక్ష్మమ్మ (67).**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.

వృద్ధురాలిని గొంతు నులుమి ఆపై దిండుతో అదిమి ఊపిరాడకుండా చేసి హత్య చేసిన వైనం.

హత్యకు గల ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం, వెస్ట్ పోలీసులు . మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించే పనిలో పోలీసులు. సొంత మనవడే హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు ఇప్పటికే ఇద్దర్ని అదుపులోకి తీసుకుని విచారణ. చేపట్టారు.

# ఆర్.సి.డి.ఎస్ పాకాల మండల ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీగా కె.ప్రతాప్ రెడ్డి నియామకం..!



ప్రజాభూమి ప్రతినిది, చంద్రగిరి: పాకాల మండలం ,ఆర్.సి.డి.ఎస్ ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీగా కె.ప్రతాప్ రెడ్డి'ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ(ఆర్.సి.డి.ఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీ సమ్మతితో జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి వెంగళ రెడ్డి సోమవారం నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా కె.ప్రతాప్ రెడ్డి(ఆర్.సి.డి.ఎస్)రాష్ట్ర అధ్యక్షుడు,జాతీయ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంగయ్యను పరామర్శించిన అంజూర తారక శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు శ్రీకాళహస్తి మండలంలో నీ చోడవరం పంచాయితీ సిద్ధిగుంట గ్రామం సురేంద్ర వాళ్ల పెదనాయన రంగయ్యనీ అదే గ్రామానికి చెందిన కుక్క సిద్దయ్య మద్యం మత్తులో రంగయ్యను తీవ్రంగా గాయపరిచినాడు అని సమాచారం తెలుసుకున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు రంగయ్యను ప్రైవేట్ ఆస్పత్రిలో వెళ్లి పరామర్శించి డాక్టర్లకు తగిన వైద్యం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా రంగయ్యను తీవ్రంగా గాయపరిచిన సిద్దయ్య ను పోలీస్ శాఖ వారు కఠినంగా శిక్షించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు మరియు ఫోక్సో చట్టాలపై అవగాహన సదస్సు.. సూపర్వైజర్ రాజేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కేవిబిపురం మండలం లోని అంగన్వాడి మండల కేంద్రంనందు బాల్యవివాహాలనిరోధం పీడితపిల్లల రక్షణకోసం అమలులో ఉన్న పోక్సో చట్టాలపై సూపర్వైజర్ రాజేశ్వరి,కల్పలత ఆధ్వర్యంలోఅవగాహన సదస్సును నిర్వహించబడింది.





ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. బాల్య వివాహం చేయడం నేరమని బాల్య వివాహాలనుప్రోత్సహించిన తల్లితండ్రులకు మరియు గ్రామస్తులకు నేరంగా పరిగణించబడటంతో పాటు, పోక్సో యాక్ట్ చట్టం క్రింద శిక్షఅర్హులు అవుతారని ,బాల్య వివాహాలు , చట్టపరమైన పరిణామాలు, ఈవ్ టీజింగ్, అలాగే 18 సంవత్సరాల లోపు వయస్సులో ప్రేమ సంబంధాలవల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మైనారిటీతీరని మహిళ సంరక్షణకు సంబంధించిన చట్టాలపై విద్యార్థులను ఉద్దేశించి స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు.. మైనర్ బాలికలకు బాల్య వివాహం చేసినట్లయితే సంబంధిత కుటుంబ సభ్యులు, నిర్వాహకులు రెండేళ్ల జైలు శిక్షకు గురయ్యే అవకాశముంటుందని, లక్షరూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుందన్నారు. పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు బాలికల తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలను నిరోధించేందుకు గ్రామస్థాయిలోనే చైతన్యం వచ్చి కలిసికట్టుగా పనిచేసి బాల్యవివాహాలను నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పిల్లల హక్కుల పరిరక్షణ విషయాల్లో చిన్నారుల తల్లిదండ్రులు స్పష్టత కలిగి ఉండాలని కోరారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగే విషయం ఎవరికైనా తెలిస్తే తమకు తెలియజేస్తే ,వారి విషయాలను గోప్యంగా ఉంచి బాల్యవివాహాలను అరికట్టి బాలికల భవిష్యత్తును కాపాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గ సముద్రం లేఔట్ లో క్రీడా మైదానం ప్రారంభం

- యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి - విద్యతో పాటు క్రీడలు అవసరం
- యువత దూరదర్శిని, సామాజిక మాధ్యమాలను పక్కన పెట్టి మైదానం వైపు రావాలి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక ముని శేఖర్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ పిఎంఎవై దుర్గ సముద్రం లేఔట్ లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీ క్రీడా మైదానాన్ని తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక ముని శేఖర్ పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గ సముద్రం లేఔట్ లో స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు కామసాని నరసింహా రెడ్డి అద్భుతమైన క్రీడా మైదానం ఏర్పాటు చేసినందుకు ఆయనను అభినందించారు. గత కొన్నేళ్లుగా ప్రజా సంక్షేమం కోసం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలోతో పాటు సేవాభావం తో తమ సొంత నిధులతో కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం సేవ చేస్తున్నారు అదేవిధంగా క్రీడలల్లో రాణించాలని చిన్నారులకు నర్సింహారెడ్డి





క్రీడా మైదానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితంలో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. దూరదర్శిని, సామాజిక మాధ్యమాలను పక్కన పెట్టి యువత మైదానం వైపు రావాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. నిర్వాహకులు నరసింహా రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసి ఆస్వాదించే ఆట క్రికెట్, కబడ్డీ, అని, ఈ ఆటలకు దేశవ్యాప్తంగా అపార ఆదరణ ఉందన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా క్రికెట్ , కబడ్డీ అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. క్రికెట్‌లో ప్రస్తుతం అనేక మార్పులు జరుగుతున్నాయని, అందుబాటులో ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాను నివసించే దుర్గ సముద్రం లేఔట్ ప్రాంతంలో కూడా క్రికెట్, కబడ్డీ మైదానం ఏర్పాటు చేశానని, అక్కడ యువత నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మంచి శిక్షకులు అందుబాటులోకి వస్తే మరింత ప్రతిభ వెలుగులోకి వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గాజుల రవి రాయలు, స్థానికులు దామోదర,జగదీష్, మురుగ, ప్రసాద్ రెడ్డి, మహబూబ్ వళ్ళి, రఘు,అయ్యప్ప,కర్ణ, తులసి రామ్, శివ , స్పోర్ట్స్ ఆర్గనైజర్ సురేంద్ర రెడ్డి, ధనుం జయ రెడ్డి, కోచ్ లు సింహాచలం, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ బాబు చొరవతో నా ఇల్లు నాకు వచ్చిందయ్యా...!

### నా అర్జీకి న్యాయం జరిగింది-కృతజ్ఞతతో కలెక్టరేట్‌కు వచ్చిన వృద్ధురాలు

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు: ప్రజల అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతుందనే భావన ఉన్న నేపథ్యంలో, ఒక వృద్ధురాలి కృతజ్ఞతాభావం జిల్లా యంత్రాంగంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. “అర్జీ ఇచ్చామా... పని అయిపోయిందా... వెళ్ళిపోయామా” అన్న భావనకు భిన్నంగా, తన సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు చెప్పేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్‌కు రావడం విశేషంగా నిలిచింది. హిమాన్షు శుక్ల నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన తొలి గ్రీవెన్స్ డే (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అందిన మొట్టమొదటి అర్జీ ఇదే కావడం విశేషం. వృద్ధురాలు తన సమస్యను వినిపించగానే, కలెక్టర్ మానవీయ దృక్పథంతో స్పందించి, వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. “ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం” అనే సందేశాన్ని ఆయన ఈ సందర్భంగా చాటిచెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఆలస్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టారు. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యను పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపించారు. చిరకాలంగా ఎదురుచూస్తున్న సమస్య ఒక్క అర్జీతో పరిష్కారమవడంతో వృద్ధురాలి ఆనందానికి అవధులు లేకపోయాయి.

శరీరం సహకరించకపోయినా... కృతజ్ఞత చెప్పాలనే తపన వయస్సు పైబడి, ఆరోగ్యం సహకరించకపోయినా... తన సమస్యను పట్టించుకుని తన కుమారుని నుంచి తన ఇంటిని తనకు ఇప్పించిన కలెక్టర్ కు స్వయంగా కృతజ్ఞతలు చెప్పాలని ఆమె నిర్ణయించుకున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో అతి కష్టం మీద కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో జిల్లా అభివృద్ధి పై సీఎం గారితో సమావేశం నేపథ్యంలో కలెక్టర్ విజయవాడకు వెళ్లటంతో అందుబాటులో వున్న జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్ ను ఆమె కలిశారు. వారికి మిఠాయిలు అందజేసి, మనస్ఫూర్తిగా దీవించారు. ఈ సంఘటన అక్కడి సిబ్బందిని కూడా భావోద్వేగానికి గురిచేసింది. ఒక సామాన్య వృద్ధురాలి కృతజ్ఞత, జిల్లా యంత్రాంగం పట్ల



ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రజల అర్జీలపై తక్షణ స్పందన, మానవీయ దృక్పథం ఉంటే పరిపాలన ఎలా ఉండాలో ఈ సంఘటన చూపించింది. ప్రజా సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చూపుతున్న చొరవ ఫలితంగా, ఇది జిల్లా యంత్రాంగానికి ఒక ప్రేరణాత్మక ఘట్టంగా నిలిచింది.

సమస్య నేపథ్యం ఇది...

గత సంవత్సరం సెప్టెంబర్ 22వ తేదీన కావలి కి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన మొదటి పి జి ఆర్ ఎస్ లో మొట్టమొదటి అర్జీని ఆమె వద్ద నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్వీకరించారు. ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి తాను నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని తనను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడని, నిలువ నీడ లేకుండా చేశాడరని వాపోయింది. తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి ఆమె ఇంటిని ఆమెకు గౌరవంగా జిల్లా కలెక్టర్ అప్పగించారు.

## అన్నదాతలకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

### కెవిబి పురం ఎంపిడిఓ కార్యాలయం లో అట్టహాసంగా కార్యక్రమం

### 107 మంది రైతులకు కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



గతంలో లాగా వ్యక్తుల ఫోటోలతో కాకుండా ప్రభుత్వ రాజముద్రతో కూటమి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కేవీబి పురం మండలం ఆరె పంచాయితీకి చెందిన 107 మంది అన్నదాతలకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరె పంచాయతీలోని సూర్యనారాయణపురం కు సంబంధించి




70 మందికి, బక్కపోతుల కుంట గ్రామానికి చెందిన 37 మంది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదారు పాసుపుస్తకాల లో ఎటువంటి వ్యక్తుల ఫోటోలు, పార్టీల రంగులు ఉండవని, ప్రభుత్వ రాజముద్ర మాత్రమే పుస్తకంపై ముద్రించి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సర్వహక్కులు కలిగిన రైతు పట్టాదారు పాసుపుస్తకం లో ఇతర వ్యక్తుల ఫోటోలు ఎందుకని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రశ్నించారు. అదేవిధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, సబ్సిడీకి వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు అందిస్తూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే వివరించారు. పంట కొనుగోలు పథకం ద్వారా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరలకు కొంటూ అన్నదాతలు నష్టపోకుండా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సి ,ఆర్, ఎస్,కార్మిక సమస్యలపై యూనియన్ మెమొరాండం సమర్పించారు



ప్రజా భూమి ప్రతినిధి – రేణిగుంట

సి ,ఆర్, ఎస్,వర్క్‌షాప్‌ను సోమవారం సౌత్ సెంట్రల్, రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ సందర్శించారు. సి.ఆర్.ఎస్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ శ్రీనివాస్ జీఎం ని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జీఎం సి.ఆర్.ఎస్ పరిధిలోని వివిధ షాపులను సందర్శించి, కార్మికుల పనితీరు, కోచ్‌ల మరమ్మతుల నాణ్యతను పరిశీలించారు. కోచ్‌లను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, సిద్ధం చేస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిడబ్ల్యూఎం శ్రీనివాస్ కార్మికులు పనులను, నాణ్యత పరంగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని జీఎం కి వివరించారు. తదుపరి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి విచ్చేసిన, జీఎం ని సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ కార్యవర్గం ,శాలువాతో సత్కరించి పలు సమస్యలపై మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రటరీ ,కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి జీఎం కి, సమస్యలను వివరించారు.వర్క్‌షాప్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను, వెంటనే భర్తీ చేయాలని, అన్ని షాపులకు ఇన్సెంటివ్‌ను 50 శాతం తగ్గకుండా, ఇవ్వాలని కోరారు. అలాగే వర్క్‌షాప్‌లో సరెండరింగ్ పోస్టులను నిలిపివేయాలని, సి.ఆర్.ఎస్ హాస్పిటల్‌లో స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు రేడియోగ్రాఫర్ ఖాళీలను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కోర్ యాక్టివిటీ పనులను ఉద్యోగులకే ఇవ్వాలని, నాన్‌కోర్ యాక్టివిటీ పనులను, కాంట్రాక్టులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ మరియు రైలు కళ్యాణ్ కోసం, కొత్త భవనాలు నిర్మించాలని, శిధిలావస్థలో ఉన్న రైల్వే క్వార్టర్లను తొలగించి కొత్తవాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మెరుగైన హాస్పిటల్‌కు, రిఫరల్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ట్రెజరర్ మునికుమార్, హెన్రీ పాల్, ముని రాదయ్య పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట పరిసర ప్రాంత ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించండి ప్రాణాలు కాపాడుకోండి - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.



సూళ్లూరుపేట పరిసర ప్రాంత ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. సూళ్లూరుపేట జాతీయ రహదారి హోలీ క్రాస్ జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హోలీ క్రాస్ జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాల ప్రమాదాలను అరికట్టేందుకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపించడం జరుగుతుందని ఈలోపు ద్విచక్ర వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా, అధిక వేగంతో హెల్మెట్ లేకుండా ప్రయాణించి ప్రమాదాలకు గురికాకూడదని ఎమ్మెల్యే తెలియజేశారు. హోలీ క్రాస్ జంక్షన్ వద్ద నిత్యం పోలీసుల నిఘా ఉంటుందని, రాంగ్ రూట్లో ప్రయాణించకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటివి చేయకుండా వాహనదారులు క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరాలని తెలిపారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన వెంకటగిరి పోలీసులు......

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, నాయుడుపేట డిఎస్పీ పర్యవేక్షణలో నేడు ఉదయం వెంకటగిరి పట్టణ పరిధిలోని టిడ్కో హౌసెస్ మరియు ఎన్‌టిఆర్ కాలనీలో విస్తృత స్థాయిలో కార్డన్ , సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు మరియు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. జనవాసలు ఉన్న కాలనీలను పూర్తిగా ఇంటింటికీ తనిఖీలు నిర్వహించారు. మొత్తం 112 ఇళ్లను పరిశీలించారు, అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలు సేకరించి, వారి ఆధార్ వివరాలను ధృవీకరించి. వారి పై ఎలాంటి నేర చరిత్ర ఉన్నదా అనే అంశంపై సవివరంగా పరిశీలనలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేర నియంత్రణ మరియు నేరాల నివారణ చర్యల్లో భాగంగా ఈ ఆపరేషన్ చేపట్టబడింది. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం, నేరస్థుల కదలికలపై కఠిన నిఘా ఉంచడం మరియు అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టడం ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యం. ఆపరేషన్ సందర్భంగా సరైన పత్రాలు లేని 17 మోటార్ సైకిళ్లు మరియు ఒక ఆటోను స్వాధీనం చేసుకుని మొత్తం 18 వాహనాలను సీజ్ చేశారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇలాంటి కార్డన్ , సెర్చ్ కార్యక్రమాలు జిల్లాలో నిరంతరంగా కొనసాగుతాయని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామిని దర్శించుకున్న సినిమా డైరెక్టర్ బోయపాటి శ్రీను కుటుంబ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఈరోజు శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానం నందు సినిమా డైరెక్టర్ బోయపాటి శ్రీను . వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనార్థం విచ్చేశారు వారికి ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు . మరియు కార్యనిర్వాహణాధికారి స్వాగత ఏర్పాట్లు



చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు వారికి ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు . ఏప్రిల్ 19 నుండి 23 వరకు జరుగు మహాకుంభాభిషేకం గురించి వివరించి వారిని మహా కుంభాభిషేకానికి ఆహ్వానించారు వారు కూడా సానుకూలంగా స్పందించి మహా కుంభాభిషేకానికి విచ్చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామచంద్ర రెడ్డి. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది. పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్: నడవలేని స్థితిలో ఉన్న మహిళకు ఆసరా!

### -ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మహిళ

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .అమలు చేస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పథకాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ (ఎన్టీఆర్ భరోసా పెన్షన్) ప్రథమ స్థానంలో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ పథకం నిజంగా అపారమైన ప్రజాదరణను పొందింది. ఇటీవల, రావిళ్ళవారి కండ్రిగ గ్రామం లోని అరుంధతీవాడకు చెందిన శ్రీమతి ఎమ్. సులోచన అనారోగ్య కారణాల వల్ల తన కాళ్ళు పూర్తిగా కోల్పోవడంతో నడవలేని పరిస్థితికి చేరుకున్నారు. గత 3 నెలలుగా ఆమె తమిళనాడులో చికిత్స పొందుతూ పింఛన్ తీసుకోలేకపోయారు. ప్రస్తుతం ఆమె తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర పేద గృహ ప్రాంగణం (కుష్టు వ్యాధి పునరావాస ప్రచార విభాగం – ఎల్ ఆర్ పి యు)లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రావిళ్ళవారి కండ్రిగ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పుల్లా చలపతి నాయుడు ., వెంటనే స్పందించి, పంచాయతీ కార్యాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిరణ్ తో కలిసి ఆమెను నేరుగా కలిసి, గత 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ మొత్తం రూ. 18,000/- నగదును ఆమె చేతికి అందజేశారు. 3 నెలల తర్వాత పింఛన్ అందుకున్న ఎమ్. సులోచన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి, మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ., పుల్లా చలపతి నాయుడు .కి మరియు సహకరించిన ప్రభుత్వ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 03 మార్చి 2025

# ప్రపంచ మహిళా దినోత్సవం -- ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష

### మహిళా రక్షణ సైబర్ భద్రతపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్-: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి కలెక్టరేట్

స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన మార్చి 08న ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పోలీసు, ఐసిడిఎస్, మెప్మా, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మహిళల సాధికారత, భద్రత, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ మహిళా దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాకుండా మహిళల హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన ర్యాలీలు, సదస్సులు, ఆరోగ్య శిబిరాలు, విజయవంతమైన మహిళల సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే స్వయం సహాయక సంఘాల ప్రదర్శనలు, మహిళల తయారీ ఉత్పత్తుల స్టాల్స్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల్లో బాలికల హక్కులు, భద్రత, లింగ సమానత్వంపై చర్చలు చేపట్టాలని తెలిపారు. మహిళలకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి మహిళకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరమైన అంశాలపై పోలీసు శాఖ సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని,



కార్యక్రమాలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, మహిళల రక్షణ మరియు ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. నేటి డిజిటల్ యుగంలో మహిళలు సాంకేతికతను వినియోగించుకుంటూనే, ఆన్‌లైన్ వేదికలపై పొంచి ఉన్న సైబర్ ముప్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా వేధింపులు, లోన్ యాప్ మోసాలు, ఇతర ఆన్‌లైన్ ఆర్థిక నేరాల నుండి మహిళలు తమను తాము ఎలా కాపాడుకోవాలో ఈ పోస్టర్ల ద్వారా వివరించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలకు గురైన వారు భయం వీడి వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. జిల్లాలోని ప్రతి మహిళకు భద్రత మరియు సాధికారత కల్పించడమే మన లక్ష్యం," అని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి మహిళలను చైతన్యపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, ఐ సి డి ఎస్ పి డి వసంత భాయ్, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, డిజేబుల్ వెల్ఫేర్ ఏడి వినోద్ కుమార్, ఎల్ డి ఎం రవికుమార్ వివిధ శాఖల ఉన్నతాధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 5 కోట్ల విలువైన 8 టన్నుల బరువు గల 195 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం

### 8 మంది అంతర రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ - పక్కా ప్రణాళిక తో పట్టుకున్న టాస్క్ ఫోర్సు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ వా.సుబ్బారాయుడు, మార్గదర్శకత్వంలో, శ్రీనివాస్, జీ. కులశేఖర్ ఆధ్వర్యం లో ఎప్పటికీ అప్పుడు ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా టాస్క్ ఫోర్సు క్రైమ్ నెంబర్: 02/2026 కేసులో పరారీ లో వున్న ముద్దాయిల ఆచూకీ నిమిత్తం, ఇంటలిజెన్స్ వారి సహకారం తో రాబడిన రహస్య సమాచారం మేరకు,




నిన్నటి దినం అనగా 01.03.2026 వ తేదీన సాయంత్రం కర్నాటక రాష్ట్రం, హస్సన్ జిల్లా, అర్సికేరిత తాలుకా, సిద్దాపూర గ్రామము మరియు పోస్ట్, హరత్నాహళ్లి గ్రామము చేరి, కర్ణాటక పోలీసు వారి సహకరం తో సమీపం లో ఉన్న గోడౌన్ చేరగా అప్పటికే అక్కడ మూడు వాహనాలతో కొంత మంది వ్యక్తులు ఉండగా, వారు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని చాకచక్యంగా వెంబడించి 8 మంది ని అదుపు లోకి తీసుకోగా మరికొంతమంది పారిపోయారు. అదుపులోకి తీసుకున్న వారిని విచారించి, వారు అందజేసిన సమాచారం మేరకు సమీపంలోని కోళ్ళఫారం లాంటి ఓపెన్ రేకుల షెడ్ ను తనిఖీ చేయగా అందులో 195 ఎర్రచందనం దుంగలు ఎర్రచందనం రీపర్లు మరియు స్క్రాబ్ తో పాటు ఎర్రచందనం అక్రమ రవాణా కి ఉపయోగించిన మూడు వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పరారిలో ఉన్న వారిలో కొందరు ప్రధాన స్మగ్లర్లు ఉన్నట్టు తెలిసింది. స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం దుంగలు మరియు వాహనాల విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉండవచ్చును. ఈ స్మగ్లింగ్ లో ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు లో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 8 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది. ముమ్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ మరియు స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు కొనసాగుతుంది.

# సోత్రియం భూముల ఆక్రమణ అరికట్టాలి

### వి కే ఆర్ వై కాలనీ గిరిజనులకు రక్షణ కల్పించాలని చిన్ని రాజ్ డిమాండ్ -సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి.

ప్రజాభూమి ప్రతినిధి వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం లోని వెన్నెల కంటే రాఘవయ్య గిరిజన కాలనీ వాసులు సోత్రం భూములు దురాక్రమ ఆపాలని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములు ఇళ్ల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని. అడిగినందుకు వీకేఆర్వై గిరిజన కాలనీ పై రాత్రికి రాత్రులలో వచ్చి భయపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న వారి నుండి రక్షణ కల్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరదయ్యపాలెం తాసిల్దార్ ఆఫీస్ ను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు ముట్టడించడం జరిగింది. ఆ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కమిటీ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ. 35 సంవత్సరాల క్రితం జాయింట్ కలెక్టర్ గా రామచంద్రారెడ్డి ఉన్న సందర్భంలో గిరిజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వెన్నెల కంటి రాఘవయ్య స్ఫూర్తిగా గిరిజనులందరినీ ఒక్క దగ్గరకు చేర్చి రాష్ట్ర ప్రభుత్వము నుండి ప్రత్యేక అనుమతులు తీసుకునే ఐఏఎస్ అధికారిగా తనకున్న



ఆక్రమించుకొని కట్టడాలు కడుతూ ఉన్న భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్న రెవెన్యూ అధికారులు ఏం మాత్రం పట్టించుకోకుండా అవినీతికి పాల్పడి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చిన్ని రాజు ఆరోపించారు గిరిజనులకు రక్షణ కల్పించవలసిన రెవెన్యూ అధికారులే గిరిజనులు బెదిరించడం గిరిజనులు భూములు అమ్ముతున్నారని ఆరోపణలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని రెవెన్యూ సిబ్బంది వీఆర్వో. వీఆర్ఏ చోత్రియ భూములను స్థాని ఇతరులకు లీజులు తీస్తూ పుచ్చకాయలు పండిస్తున్నది అందరికీ తెలిసిన విషయమేనని దీనిని ఏమాత్రం తాసిల్దార్ స్థాయి రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా భూములను కబ్జా చేస్తున్న తమ సిబ్బందికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వికేఆర్వై గిరిజనులు మాట్లాడుతూ రాత్రులలో మూడు నాలుగు కార్లలో వచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ క్షత్రియ భూములలో మట్లు మట్టితో పెన్షన్ చేస్తూ ఇదేమని అడిగిన గిరిజన యువకులను కొట్టడానికి

అధికారాలను ఉపయోగించి వరదయ్యపాలెం మండలం పాదిరి కుప్పంలోని క్షత్రియ భూములలో ఇళ్ల పట్టాలు సాగుభూములు ఇవ్వడం జరిగింది. గిరిజనులకు ఇచ్చిన భూముల పక్కనే హీరో మోటార్స్ అపోలో టైర్స్ లాంటి భారీ పరిశ్రమలు రావడం ఆ భూములకు విపరీతమైన విలువలు పెరగడం తో కొంతమంది రాజకీయ నాయకులు డబ్బులు ఉన్న పెత్తందారులు ఆ భూములపై కన్నేసి గిరిజనుల యొక్క సామాజిక సాంఘిక చదువు లేని వెలుగుబడుతనాన్ని ఆసరాగా చేసుకుని భయాన్నో నయానో ఆ భూములను కాజేసి అందులో పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం జరుగుతున్నది. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా 20 సంవత్సరాల నుంచి తట్టంగం జరుగుతా ఉంది ఉందని చిన్ని రాజు తెలియజేశారు. అదే కాకుండా గిరిజనులు సాగు చేసు కొంటున్న భూమిని భూమిని రెవెన్యూ అధికారులు సాగు చేయకూడదని గిరిజనులు నా భూమిలో నుంచి వెళ్లగొట్టడం జరుగుతూ ఉన్నది. అదే సమయంలో ఆ భూములలో డబ్బు రాజకీయ పలుకుబడి రౌడీయిజం చేయగలిగిన శక్తి ఉన్నవాళ్లు ఆ భూములను రాత్రికి రాత్రి పూనుకుంటూ రాత్రిపూట వీరంగం సృష్టిస్తున్నారని వారి నుండి మమ్మల్ని కాపాడాలని గిరిజనులమైన మా ఇళ్ల పట్టాలు మీరు సాగు చేసుకున్న భూములను కాపాడాలని గిరిజనులు ఒక సందర్భంలో తెలియజేశారు. తాసిల్దార్ ఆఫీస్ లో తాసిల్దార్ లేకుండా మా బాధలను ఎవరు పట్టించుకుంటారని గిరిజనులకు సందర్భంలో ఆఫీసు లోపలికి చొరబడి నినాదాలు చేశారు ఆఫీస్ సిబ్బంది విజయవాడలో ఉన్న తాసిల్దార్ తో సెల్ ఫోన్ లో మాట్లాడించి నేను వచ్చి మీ సమస్యను పరిష్కారం చేస్తానని చెప్పి ఫోన్ ద్వారా తెలియజేయడంతో కార్యక్రమాన్ని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుర్ర చంద్రశేఖర్ పొన్నేరి బాల గురునాథం కృష్ణమూర్తి ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి చంద్ర ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి ధనుంజయలు శెట్టి గిరిజన సంఘం నాయకులు చెల్లమ్మ రమేష్ గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన ప్రతిభ చాటిన విద్యార్థులు





ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్

ఇన్స్పైర్ అవార్డు ఎంపికైన రాచకొండ జిల్లా పరిశుద్ధ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటిన గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ పాఠశాల కీటక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుతున్నారని కొనియాడారు .డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్స్పైర్ అవార్డుకు శ్రీకాళహస్తి రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉదంతిక రక్షిత ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు రాచగున్నేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు గిరిజ తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఏమాత్రం తగ్గకుండా సైన్స్ ప్రాజెక్టులకు ఎంపిక కావడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని తెలిపారు వదంతిక రూపొందించిన రహదారి భద్రతపై అవగాహన ద్విచక్ర వాహన దారులకు మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుందని రక్షిత రూపొందించిన ప్రాజెక్టు పక్షులు జంతువులకు రేడియేషన్ తగ్గించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శనకు ఎంపికైతే విద్యార్థులు రాష్ట్రస్థాయికి ప్రదర్శనలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు విద్యార్థులను ప్రాజెక్టులో రూపొందించేందుకు సహకార అందించిన సైన్సు ఉపాధ్యాయులు లింకన్ సుజాత తల్లిదండ్రులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తూపిలిపాలెం బీచ్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### రూ.1.50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

గూడూరు -దుగ్గరాజుపట్నం రోడ్ లో మరియమ్మ గుడి దగ్గర నుంచి తూపిలిపాలెం బీచ్ వరకు నిర్మించనున్న కొండూరు--తూపిలిపాలెం బీచ్ రోడ్డుకు సోమవారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ నాయకులు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణం ద్వారా ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరు గుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శాస్త్రోక్తంగా పూజలు



నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టిడిపి పార్టీ అధికార ప్రతినిధి కుంచం దయాకర్, మాజీ అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, జనార్దన్ రెడ్డి, గోవిందయ్య, అరుణ్, ద్వారకనాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు ఈ భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే తూపిలిపాలెం బీచ్‌కు వెళ్లే పర్యాటకులకు, స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి మరిన్ని మౌలిక సదుపాయాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఆర్యవైశ్య సంఘం నేత గూడూరు కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు గూడూరు కిషోర్ కుమార్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు కిషోర్ కుమార్ మొట్టమొదటి తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని దర్గా సెంటర్లో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వెంకట సుబ్బారెడ్డి ఆకస్మిక మృతి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి మండలం,అమ్మపాలెం గ్రామానికి చెందిన రొమ్మాల వెంకటసుబ్బారెడ్డి ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి. నివాళులర్పించిన వారిలో రవీంద్రారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,కందాటి ఈశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి,సుమన్,శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎ 2 యుగంలో ఫార్మసీ కెరీర్ అవకాశాల పై జాతీయ సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంవెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం సోమవారం "ఫార్మసీ కెరియర్స్ ఇన్ ది ఎరా" అనే అంశంపై కళాశాల సెల్ సంయుక్తంగా నిర్వవాంచారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పట్నంలోని శ్రీనివాస రావు ఫార్మసీ కళ్ళాశాల ఫార్మాస్యూటిక్స్ విభాగ ప్రొఫెసర్ ఆదినారాయణ గోరజానా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఆధునిక ఫార్మసిస్ట్ పాత్రలో వస్తున్న మార్పులు, భారతదేశంలో పరిశ్రమ, క్లినికల్ మరియు ప్రభుత్వ రంగాలలో ఉన్న ఉద్యోగ అవ కాశాలు, విదేశాలలో లైసెన్సింగ్ విధానాలు, వేతన స్థాయిల సరిపోలికలు, భవిష్యత్తులో అవసరమైన కలక నైపుణ్యాల పై సమగ్ర వివరణ అందించారు. ఈ సదస్సులో అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, అకడమిక్ డైరెక్టర్ లక్ష్మయి. పాల్గొన్నారు. అంతర్జాతీయి సైన్స్ డే సందర్భంగా ఫార్మా-డి విద్యార్థులను తిరుపతి సందర్శనకు పంపించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు తెలిపారు.




# కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ కి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసిన తిరుపతి అర్బన్ డిసిసి అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు.....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.







తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా హరిత రిసార్ట్స్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లాల అధ్యక్షులకు సంగతున్ సృజన్ అభియాన్ లో భాగంగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆఖరి రోజున కాంగ్రెస్ పార్టీ లోకసభ ప్రతపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ .ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో పాల్గొన్న తిరుపతి అర్బన్ డిసిసి అధ్యక్షులు గౌడపేర చిట్టిబాబు . ఆయనకు తిరుమల శ్రీవారి లడ్డు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మాజీ సర్పంచ్ బాలయ్య తల్లి చిన్నక్క కు ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లేట్ బాలయ్య నాయుడు తల్లి చిన్నక్క కర్మక్రియలు సందర్భంగా ఘన నివాళి అర్పించిన తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్ చెంగారెడ్డి గోవిందరాజులు వెంకటేష్ పురుషోత్తం వగత్తూరు బూతు ఇంచార్జి వెంకటేష్ డిల్లీ నాయుడు యువ నాయకులు సుధా మదు నాయుడు తో మాట్లాడుతూ పార్టీ ఎప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలిచి వుంటుందన తెలియజేసారు.



# ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 03 మార్చి 2025


## ఘనంగా రైల్వే లియాసన్ ఇన్స్పెక్టర్ మేడిశెట్టి శేషగిరి పదవి విరమణ వేడుకలు





ప్రజాభూమి, విజయవాడ

రైల్వే ఎస్ఆర్ ముజా కార్మికుల సమక్ష ములో విజయవాడ తెలుగు ఫిలిమ్ ఛాంబర్ హాల్ నందు శ్రీ కృష్ణదేవరాయ బిరుదు అంకితుడైన రైల్వే లియాసన్ ఇన్స్ పెక్టర్ మేడిశెట్టి శేషగిరి ఉద్యోగ పదవి విరమణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఆత్మీయులు, సహఉద్యోగులు, రైల్వే అధికారులు, పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలుపుతూ శాలువ, పూలదండలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు మాట్లాడుతూ శేషగిరి 39 సంవత్సరాల రైల్వే ప్రస్థానంలో అంచలంచలుగా ఎదిగారని కొనియాడారు. ఆయన తీరు, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి అధికారుల మన్ననలను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కె పి వెంకటరమణ, కామిశెట్టి శ్రీనివాస్. తిరుమల శెట్టి నాగమల్లికార్జున, సంజయ్ అనుగోతు, హనుమారెడ్డి, షేక్ కాజవల్లి, దుర్గా ప్రసాద్, ఆకుల రాఘవేంద్రావు, వై నాగేంద్ర బాబు , దేగల శ్రీనువాసబాబు, రైల్వే ఉద్యోగ యూనియన్ నాయకులు రైల్వే సహ ఉద్యోగులు, మరియు కోగంటి సత్యం, పారిశ్రామిక వేత్త చెన్నూపాటి శ్రీను, మా ఆర్ట్స్ చంటి, ఆర్జా పాండురంగరావ్, రామినేని వెంకటేశ్వరరావు, రాయపురెడ్డి శ్రీనివాసరావు, నట్టం సుబ్బారావు, చందన సురేష్, నవనీతం సాంబశివరావు, శ్రీకృష్ణ దేవరాయ ఉద్యోగ జేఏసీ నాయకులు, సావిత్రి కళా పీఠం విజయలక్ష్మి, టిల్లు ఈవెంట్స్ నాయక్, రేణు ఉమామహేశ్వర్, ఏసోబు తదితరలు పాల్గొని మేడిశెట్టి శేషగిరి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోండి

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి





ప్రజాభూమి, వేంపల్లె

చెత్తను తీసుకొని నిత్యవసర సరుకులు అందజేసే స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద డిడిఓ వి.విజయలక్ష్మీ, ఎంపిడిఓ కుళాయమ్మ, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి లతో కలిసి స్వచ్ఛ రథాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జీరో వేస్ట్ లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్ లో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఆరోగ్యకరమైన జీవితాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనికి అనుగుణంగా ప్రజలు తమ వద్ద ఉన్న పాత సామాగ్రి, వేస్ట్ సామాగ్రిని ఎక్కడంటే అక్కడ పడేయకుండా స్వచ్ఛ రథానికి అందిస్తే.. నిత్యవసర సరుకులు పొందవచ్చని అన్నారు. ఈ చెత్త సేకరణ రథం ఏర్పాటు ద్వారా నిరుద్యోగికీ ఉపాధి కూడా లభిస్తుందన్నారు. స్వచ్ఛ గ్రామ రూపకల్పనకు చేపట్టిన స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు మహమ్మద్, బాలకృష్ణారెడ్డి, దక్కా రమేష్, యాసిన్, సుధాకర్ రెడ్డి, రమేష్, కటిక రాజా, ఎద్దుల రాము, గణేష్ నాయక్, శివ, యుగంధర్, జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ ఆధ్వర్యంలో యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ నిర్వహణ పై సమన్వయ సమావేశం

- ఈ నెల 03 నుండి 05 వ తేదీ వరకు తిరుమల తిరుపతి లో ఎన్.ఎస్.జి. బృందం ద్వారా యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ నిర్వహణ.
- మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- ఆక్టోపస్ దళాలు, ఎన్ ఎస్ జి బృందాల సమన్వయంతో యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ నిర్వహణ
- అత్యవసర పరిస్థితులను వాస్తవంగా భావించి ప్రతి చర్యలు చేపట్టాలి - :జిల్లా ఎస్.పి. ఎల్. సుబ్బారాయుడు



ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి కలెక్టరేట్

జిల్లాలో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయాన్ని పెంపొందించడం లక్ష్యంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్జీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న యాంటీ టెర్రరిస్ట్ మాక్ ఎక్సర్సైజ్ సందర్భంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, ఎన్ ఎస్ జి మేజర్ సంతోష్ రెడ్డి, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, రవాణా మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్.ఎస్.జీ. బృందం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్, సెక్యూరిటీ రిహార్సల్స్, అత్యవసర ప్రతిస్పందన చర్యలపై సమగ్ర చర్చ నిర్వహించారు. ముఖ్యంగా భారీ జనసమ్మర్థం ఉండే ప్రాంతాలు, ముఖ్య ఆధ్యాత్మిక మరియు ప్రభుత్వ సంస్థల వద్ద భద్రతా ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, కమ్యూనికేషన్ సమన్వయం, అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై దృష్టి సారించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాంటీ టెర్రరిస్ట్ ఎక్సర్సైజ్ మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర సమయంలో వివిధ శాఖల మధ్య సమన్వయంతో వేగవంతంగా, సమర్థవంతంగా చేపట్టవలసిన చర్యల పై అవగాహన పెరుగుతుందన్నారు. మార్చి 03న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద, 04 మరియు 05 వ తేదీలలో తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం, శ్రీవారి ఆలయం వద్ద మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మెరుగైన భద్రతా ప్రమాణాల నిర్వహణలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం పట్ల ప్రజలు భయబ్రాంతులకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఆక్టోపస్ దళాలు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఎయిర్పోర్టు సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారని, మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ ముందస్తు ప్రణాళికతో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ మాక్ డ్రిల్ కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని, మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ సిబ్బంది పరిస్థితిని వాస్తవంగా భావించి ప్రతిచర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర పరిస్థితికి సంబంధించి పోలీస్ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రాథమికంగా సమాచారం అందించడం జరుగుతుందని, అనంతరం భద్రతా చర్యల్లో పాల్గొనే శాఖలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ పోలీస్ తో పాటు ఆక్టోపస్ భద్రతా దళాలు పాల్గొననున్నా యన్నారు. ఎన్.ఎస్.జి. కమాండో ఆపరేషన్ చేపట్ట డం జరుగుతుందన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు తిరుమల శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ ల వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నియమ నిబంధనలకు అనుగుణంగా మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లోకల్ పోలీస్ తో పాటు టిటిడి విజిలెన్స్ వింగ్, ఎన్.ఎస్.జి. బృందం సమన్వయంతో కమాండో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని, సిసి కెమెరాలు, అవకాశం ఉన్న చోట డ్రోన్ లను ఉపయోగించడం జరుగుతుందన్నారు. టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ మాట్లాడుతూ, దేవస్థానాల భద్రత అత్యంత ప్రాధాన్యమైనదని, ఎన్.ఎస్.జీ. సూచనల మేరకు సీసీటీవీ నిఘా, యాక్సెస్ కంట్రోల్, సిబ్బంది శిక్షణ వంటి అంశాలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ యాంటీ టెర్రరిస్ట్ ఎక్సర్సైజ్ మాక్ డ్రిల్ ద్వారా భద్రతా వ్యవస్థల సామర్థ్యాన్ని పరీక్షించి, లోపాలను గుర్తించి, సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది కేవలం భద్రతా సాధన కార్యక్రమమని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ జరుగు సమయములో ఎవరు కూడా వీడియోలు, ఫోటోలు తీయవద్దని, ఒకవేళ ఎవరైనా వాటిని తీసి, సామాజిక మాధ్యమాల్లో పెడితే, ప్రజలు భయభ్రాశితులకు గురయ్యే అవకాశముందని, అందువలన అటువంటివి ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఎన్.ఎస్.జి. మేజర్ విజేందర్ సింగ్, రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ వెంకటరాముడు, డిటిసి మురళి మోహన్, ఆర్ టి సి అధికారి విశ్వనాథ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, టీటీడీ, రెవెన్యూ, ఎయిర్పోర్ట్ అథారిటీ అధికారులు, ఆక్టోపస్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో పార్కింగ్ గందరగోళం ప్రభుత్వం వెంటనే స్పందించాలి

### హిందూ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్



ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంకు రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్నా, పార్కింగ్ సమస్య మాత్రం మరింత తీవ్రమవుతోంది. పార్కింగ్ పేరుతో భక్తులపై అధిక వసూళ్లు, దౌర్జన్యాల ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తులకు సౌకర్యం కల్పించాల్సిన చోట ఇబ్బందులు కలగడం బాధాకరం. అలిపిరి, తిరుమలలో ఉన్నట్లుగా ఉచిత పార్కింగ్ సదుపాయం ఇక్కడ ఎందుకు కల్పించకూడదు? తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన స్థలాల్లో పంచాయతీ టెండర్ల ద్వారా పార్కింగ్ వసూలు చేయడం సమంజసమేనా అనే సందేహాలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. రోజుకు సుమారు 35 నుంచి 40 వేల మంది భక్తులు దర్శనానికి వచ్చే ఈ పవిత్రక్షేత్రంలో సరైన రవాణా, పార్కింగ్ సదుపాయాలు కల్పించడం అధికారుల ప్రాథమిక బాధ్యత.ప్రస్తుతం ట్రాఫిక్ సమస్యలు తీవ్రమయ్యాయి. తిరుమాడ వీధుల్లో వాహనాల రద్దీ పెరిగి భక్తుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గేట్లు 5, 6 వద్ద వాహనాల ప్రవేశాన్ని నియంత్రించి, బ్యాటరీ వాహనాల సదుపాయం కల్పిస్తే సమస్యకు గణనీయ ఉపశమనం లభించవచ్చు.మార్చి 15 తర్వాత కొత్త పార్కింగ్ టెండర్ నిర్వహణకు ముందు ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలి. ఉచిత పార్కింగ్ లేదా టిటిడి ఆధ్వర్యంలో నేరుగా పార్కింగ్ నిర్వహణ వంటి ప్రత్యామ్నాయాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. భక్తుల శ్రేయస్సే ప్రధానమైతే, తిరుచానూరులో పార్కింగ్ వ్యవస్థపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైంది.

## ఇన్స్పైర్ మానక్ అవార్డుకు ఎంపికైన ఇంటర్మీడియట్ విద్యార్థి తలారి కీర్తి



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో చదువుకుంటున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థి తలారి కీర్తి ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ మానక్ అవార్డుకు ఎంపికయ్యారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఇన్స్పైర్ మానక్ పోర్టల్లో మైక్రో లెదర్ అనే వినూత్న ప్రాజెక్టును విద్యార్థి తలారి కీర్తి అప్లోడ్ చేసి సమర్పించడంతో ఈ అవార్డుకు ఎంపికైనట్లు స్థానిక బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భారతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం భారతి మాట్లాడుతూ సంప్రదాయ లెదర్ తయారీ పద్ధతులు పర్యావరణానికి హానికరంగా ఉండటంతో,వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి అనుకూలమైన పదార్థాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించినట్టు చెప్పారు. ఫంగస్ మైసెలియం ద్వారా తయారయ్యే మైకో-లెదర్ జంతు చర్మానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే పర్యావరణ హిత పదార్థంగా భావించపడుతుందన్నారు. ఈ విధానం ద్వారా అడవుల నాశనం తగ్గించడమే కాకుండా, జంతు సంరక్షణకు మరియు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు లభిస్తుందన్నారు. రాబోయే సంవత్సరంలో జిల్లా,రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో ఈ ప్రాజెక్టును ప్రదర్శించే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఇన్స్పైర్ మానక్ అవార్డుకు ఎంపికైన విద్యార్థిని తలారి కీర్తిని తరగతి ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలు చేసి రాష్ట్రానికి,దేశానికి కీర్తి తేవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం లభించడం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా,సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలకు దారి చూపుతుందని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది.

## పేదలకు అండగా మారెడ్డి కుటుంబం

### టిడిపి ఎస్సీ సెల్ నాయకులు మిద్దె. మురళి




ప్రజాభూమి, పులివెందుల

స్థానిక పులివెందుల టిడిపి కార్యాలయంలో తొండూరు మండలం మదూరు గ్రామం ఎస్సీ కాలనీ చెందిన కత్తి నాగయ్య కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ మారెడ్డి లతారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ నాగయ్య పేదరికం లో ఉన్నప్పటికీ కుటుంబ పోషణ కోసంకూలి పనులు చేసుకుంటూజీవనం సాగించే వారు నాగయ్య వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మంచానికి పరిమి తమైన కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలిచిందని,ఎస్సీలకు మారెడ్డి కుటుంబం అండగా ఉంటుందన్నారు.

## మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి మూలస్తంభం



ప్రజాభూమి,పులివెందుల

మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి మూల స్తంభమని పులివెందుల ద్వితీయ శ్రేణి ప్రత్యేక న్యాయమూర్తి చింతపర్తి అరుణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో మహిళా దినోత్సవం--2026 సందర్భంగా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో, డైరెక్టర్ ఆఫ్ ఆధ్యాపిక బృందం,మహిళా ఉద్యోగులు, జెఎన్టియు అనంతపూర్ సహకారంతో మహిళల సాధికారత -- భద్రత మరియు రక్షణ పేరిట వాకథాన్ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల ద్వితీయ శ్రేణి ప్రత్యేక న్యాయమూర్తి చింతపర్తి అరుణ హాజరై వాకథాన్ను కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికా రత సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొ న్నారు. మహిళల భద్రత, సమానత్వం, గౌరవం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ హెల్ప్లైన్ నంబర్ల ప్రాముఖ్యతను వివరిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వాటిని వినియోగించడం ద్వారా తక్షణ సహాయం పొందవ చ్చని తెలిపారు. మహిళల సాధికారత, భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం విశేషంగా దోహదపడిందని కళాశాల ప్రిన్సిపల్ డా విష్ణువర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శేష మహేశ్వరమ్మ, మహిళా సాధికారత సమన్వయకర్త డా. షేక్ తాజ్ మహబూబ్ పాల్గొన్నారు. బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఆర్ట్ అండ్ కల్చరల్ పోటీలు



ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కోసం జిల్లా స్థాయిలో ఫాన్సీ డ్రెస్, డాన్స్ మరియు డ్రాయింగ్ పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ మరియు సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రేమంత్ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. జిల్లా స్థాయిలో 200 మందికి పైగా దివ్యాంగ చిన్నారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా, జిల్లా స్థాయి గ్రూప్ డాన్స్లో వేంపల్లి మండలం భవిత దివ్యాంగ చిన్నారులు కావ్యశ్రీ, సిద్దిక్, అక్షయ్ మొదటి బహుమతిని అందుకున్నారు. ఆర్ట్ ఙ క్రాఫ్ట్ విభాగంలో వెంకటతేజ మొదటి బహుమతి, రవళి రెండో బహుమతి పొందగా, ఫాన్సీ డ్రెస్ పోటీలో అమ్మాజీ బహుమతి సాధించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులలో ప్రతిభను చూడడం, వారి లోపాలను గమనించకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించటం ఎంఈఓ లు వెంకట రామిరెడ్డి, స్టాలిన్ ఐజాగ్ లు ప్రశంసించారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు యశోద, సుజాత, సిజివి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డులో పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను వెంటనే చెల్లించాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె

గత ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్లను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పట్టణంలోని గాంధీ రోడ్డులో ఉన్న కార్మిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మూలన పడిన భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడంతో పాటు కార్మికులకు గుర్తింపు కార్డులుజారీ చేయడం, కొత్త సభ్యుల నమోదు, పెళ్లి కానుక, ప్రసూతి సౌకర్యం, సహజ మరణం సందర్భంగా ఆర్థిక సహాయం, అంత్యక్రియల ఖర్చుల వంటి పథకాలను తిరిగి అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. ఈ నిర్ణయానికి కార్మికులు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జిబాబు, శ్రీనివాసులు, కొమ్మెర గోపాల్, షేక్ బాబా ఫక్రుద్దీన్, పటాన్ కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి:మంత్రి కొల్లు రవీంద్ర






ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నగరంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో అమృత కృష్ణ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛమైన నీటి బాటలింగ్ యూనిట్ ను రాష్ట్ర మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాను రాను పర్యావరణం కలుషితం అవుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చిన్నతనంలో బోరింగులు ఎక్కడ పడితే అక్కడ నీరు తాగే వారమన్నారు. నేడు అలాంటి పరిస్థితి లేదన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహార అందేలా చూసుకుంటే ఆరో గ్య సమస్యలు తలెత్తమన్నారు.ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయిందని హోటల్లో పార్సల్లు అన్నీ కూడా క్యారీ బ్యాగుల్లోనే సరఫరా అవుతున్నాయన్నారు. ప్లాస్టిక్ మట్టిలో కలవాలంటే కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రస్తుతం కలెక్టరేట్లో స్వచ్ఛమైన నీటి బాటలింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అని అందుకు చొరవ తీసుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ధైర్యం చేసి బాటలింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకున్న మహిళ జీవామృతను మం త్రి అభినందించారు.

ప్రభు త్వ పరంగా ఆమెకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా మని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి మహిళలపై పూర్తి నమ్మకం ఉందని, వారు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తారన్నారు.ఆమె బాటిలింగ్ యూనిట్ తప్పకుండా విజయవంతం అవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని ప్లాస్టిక్ ఎక్కడపడితే అక్కడ పారవేయడం ముఖ్యంగా మురికి కాలువల్లో వేయడం వలన అక్కడ ఇరుక్కుపోయి మురుగునీరు ప్రవహించక దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. దోమల వలన మానవులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ ముక్కలు ముక్కలుగా అయ్యి ఆహారంలో కలిసి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని మనం ఎక్కువగా క్యారీ బ్యాగులు వాటర్ బాటిల్స్ ను వినియోగిస్తున్నామ ని వాటి వాడకం తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త అనే నినాదంతో ముందుకు వెళుతుందన్నారు. ఇం దులో భాగంగానే ఒక పేద మహిళలకు పీఎం ఈజీపి పథకం కింద 15 లక్షల రూపాయలు రుణం మంజూరు చేయించి, ఈ బాటిలింగ్ యూనిట్ ఏర్పాటు చేయించామన్నారు. ఆ మహిళలకు స్వయం ఉపాధి లభించడంతోపాటు పర్యావరణానికి హితంగా కూడా మార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్ద లు ప్రతి ఒక్కరు కూడా వారికి సంబంధించి ఏదైనా కార్యక్రమాలు ఉంటే ఈ బాటిలింగ్ యూనిట్ నుండి మంచినీటిని కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం తరపున ఏ కార్యక్రమం జరిగిన ఇదే నీటి బాటిల్ యూనిట్ నుండి నీటి సీసాలను వాడాలని నిర్ణయించుకున్నామన్నారు.ఆర్కే హోటల్లో కూడా ఈ బాటిల్ యూనిట్ నుండి నీటి సీసాలను తీసుకొని పేద మహిళలకు అండగా నిలవాలన్నారు.

సీసాలు వాడాక సీసాలను తిరిగి ఇస్తే నీటి దర 6 రూపా యిలు మాత్రం వసూలు చేయడం జరుగుతుందన్నారు. కాషన్ డిపాజిట్ గా కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుందని నీటి ధర తగ్గించుకొని మిగిలిన డబ్బులు వారు చెల్లిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, డి ఆర్ డి ఎ పిడి హరిహరనాద్, మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు, కె వి ఐ బి ఏ డి శ్రావణ్ కుమార్, డీసీఎం ఎస్ అధ్యక్షులు బండి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు దిలీప్ కుమార్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పలువురు మహిళలు పాల్గొన్నారు.



## జాతీయ రహదారులపై విద్యుత్ దీపాలు పనిచేయకపోతే కఠిన చర్యలు

### కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం

జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై విద్యుత్ దీపాలు సక్రమంగా పనిచేయకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన అజెండా అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై పలుచోట్ల విద్యుత్ దీపాలు పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో జాతీయ రహదారుల అధికారులు, ఆయా కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులున్నా నిర్వహణ సరిగా లేకపోవడంతో అస హనం వ్యక్తం చేస్తూ, అవసరమైన చోట్ల తక్షణం మరమ్మతులు చేపట్టి నిరంతరాయంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యపై దృష్టి పెట్టకపోతే సంబంధిత అధికారులపై చర్యల కోసం ఉన్నతాధికారులకు లేఖ రాస్తామని అన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టటం ప్రతి ఒక్క అధికారి బాధ్యత అని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారులకు చేరుకునే అప్రోచ్ రహదారులకు అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారులపై విద్యుత్ దీపాలు వెలగని ప్రాంతాలలో రహదారి ప్రమాదం జరిగితే జాతీయ రహదారుల అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తూ, గత సమావేశంలో పనిచేయని విద్యుత్ దీపాల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్కు షోకాస్ నోటీసు జారీ చేయాలని ఎస్పీ తమ సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో సిఎస్ఓ కె ధర్మేంద్ర, జిల్లా రవాణా అధికారి ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, భారత జాతీయ రహదారుల అధికార సంస్థ పిడి విద్యాసాగర్, జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లోకేశ్వరరావు, ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, రాష్ట్ర రహదారులు, పోలీసు, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 14 న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి : గంధం సునీత




ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మి, వివిధ ఇన్సూరెన్స్ సంస్థల ప్రతినిధులు మరియు ఆయా సంస్థల న్యాయవాదులతో సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చి 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించి బాధితులకు తగిన పరిహారం అందించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చ జరిగింది.పెండింగ్లో ఉన్న వివిధ సంస్థల సివిల్ మరియు కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి, ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని సూచించారు.రాజీ పడదగిన ఇతర కేసులను గుర్తించి, వాటిని త్వరగా పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికగా 3 అర్జీలు

### –రెవెన్యూ క్లినిక్‌లో 5 అర్జీల స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్లలో ప్రజలు సమర్పించిన ఎనిమిది అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పరిపాలన అధికారి ఎం. సుజాత సూచించారు. సోమవారం ఉదయం ఆర్డీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెవిన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్ కు సంబంధించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరించబడ్డాయన్నారు.

ఈ సందర్భంగా పరిపాలన అధికారిణి ఎం. సుజాత ప్రజల నుండి అందిన అర్జీలు స్వీకరించి , సంబంధిత శాఖల అధికారులకు సూచిస్తూ, వీటిపై తక్షణ విచారణ చేసి, తగిన పరిష్కారాలను చేపట్టాలని ఆదేశించారు.పరిష్కారం లక్ష్యంగా అందిన అర్జీలను 100 శాతం పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, సహాయ సంచాలకులు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో గూగుల్ మీట్ ద్వారా

# క్షేత్ర స్థాయి అధికారులతో విస్తృత సమీక్ష

**వాట్సప్ గవర్నెన్స్ 95523 00009 నంబర్ కు మరింత ప్రచారం కల్పించాలి**

**వాట్సప్ సేవలు అందించే క్రమంలో కనీసం ప్రతి వారం మండలం పరిధిలో 10 సేవలు అందించాలి**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై, ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అధికారులకు దిశానిర్దేశం**

**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్**




ప్రజాభూమిప్రతినిధి, రాజమహేంద్రవరం

కలెక్టరేట్ బొమ్మూరు లోని దృశ్యమాధ్యమ సమావేశ మందిరం నుంచి జిల్లా స్థాయి మరియు క్షేత్ర స్థాయి అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఇతర సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షలో అక్షరాంధ్ర, జనగణన–2027, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (గ్రేడ్ బి అండ్ సి ), వాట్సప్ గవర్నెన్స్, పుష్కరాలు–2027కు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాత్రను వర్క్ చార్ట్ ద్వారా సిద్ధం చేయమని ఆదేశిం చారు. గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయ మని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పర్యాటక రంగ అభివృద్ధి, హోమ్ స్టే గుర్తింపు, భూసంబంధిత కోర్టు కేసులు, పీజీఆర్ఎస్, ఈపిటిఎస్, డీసీబీ పన్నుల వసూళ్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్నా క్యాంటీన్ నిర్వహణ, ఫ్యామిలీ లైన్ సర్వే, ఆర్ఓఆర్ సర్వే, రేషన్ పంపిణీ, పారిశుద్ధ్యం ( ఎం ఏ యు డి ), ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, పంచాయతీ ద్వారా అందించే పౌర



సేవలు, గ్రామ సచివాలయ సేవలు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి ఆచరణలో చూపాలని అన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రతి ప్రభుత్వ సేవలో అవగాహన, చైతన్యం పెంచడం ముఖ్యమని ఉద్దేశిస్తూ, వాట్సప్ గవర్నెన్స్ 95523 00009 నంబర్ ను మరింత ప్రచారం చేసి, ప్రజల్లో సమాచారం చేరేలా చర్యలు ప్రచారం చేపట్టాలన్నారు. అలాగే, వాట్సప్ సేవలు అందించే క్రమంలో కనీసం ప్రతి వారం ప్రతి మండలంలో 10 సేవలు నిరంతరం అందించడానికి క్రమశిక్షణ తీసుకోవాలని, ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాల పరంగా అవగాహన, చైతన్యాన్ని కలిగించే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వాహించాలని పిలుపు నిచ్చారు. ఈ ద్వారా ప్రజలు తమ హక్కులు, సేవల లబ్ధాలను తెలుసుకుని, ప్రభుత్వ యంత్రాంగంతో సులభంగా అనుసంధానమవ్వలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ పై సమాజంలో సానుకూల భాగస్వామ్య భావన ఏర్పడేలా చూడాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. రీ-సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయమని, ప్రతి నియోజకవర్గానికి మూడు ముఖ్య సమస్యలను గుర్తించి నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలు, ప్రాధాన్యతల మేరకు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ రీ-సర్వే, పబ్లిక్ పర్సెప్షన్, భూ వివాదాల పరిష్కారం, భూసేకరణ కేసులు, కోర్టు ధిక్కార కేసులపై విస్తృత సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం పెంచి సమస్యలను ముందస్తుగా గుర్తించి పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, మురుగు నీటి శుద్ధి కేంద్రాల భూముల కేటాయింపు, పన్నుల (డీసీబీ) వసూళ్లు మరియు పట్టణ సేవలపై క్షేత్ర స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల్లో పారదర్శకత, నాణ్యత పెంచాలని, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించే విధంగా యంత్రాంగం పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఇంచార్జి ఆర్డీవోలు కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఇతర అధికారులు, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి భద్రతకు భరోసా

**- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుతో రైతులకు భారీ ఊరట**

**- సీఎం చంద్రబాబు, మంత్రి రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల కు గొప్ప ఊరట కలిగించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొర వ చూపడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దశలవారీగా మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 6,593, ఎస్పీడీసీఎల్ పరిధిలో 11,926, ఈపిడీసీఎల్ పరిధిలో 27,594 కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కనెక్షన్ల మంజూరుతో రైతు లకు సాగునీటి భద్రత లభించి, పంటల దిగుబడి పెరిగే అవకా శం ఉందన్నారు. గతంలో అనేక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఇప్పుడు ప్రభుత్వం ముందుకు తీసు కొచ్చి పరిష్కరించడం రైతుల జీవితాల్లో వెలుగులు నింపు తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయ డం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, సాగునీటి వనరులను మెరుగుపరచడంలో ప్రభు త్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం తీసుకునే ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే విధంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

## జైలు నుంచి విడుదలైన వైసిపి సానుభూతిపరులకు సబ్ జైలు వద్ద సంఘీభావం ప్రకటించిన తన్నీరు నాగేశ్వరరావు, వైసీపీ నేతలు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట జైలు నుంచి విడుదలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరు లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు తో సహా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు స్వాగతం పలికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు తో సహా నేతలు మాట్లాడుతూఅవినీతి పై నిరంతరం పోరాటం చేస్తున్న వైసిపి సానుభూతి పరుల పై అక్రమ కేసులు పెట్టారన్నారు.మండలంలోనిముక్తేశ్వర పురంలో రెండు కోట్ల 90 లక్షలు పైగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు నిధులు దుర్వినియోగం చేశారని తెల్చారు.పది రోజులు అక్రమ కేసులో ఉండి రిమాండ్ పై జైలు నుంచి బెయిల్ పై నేడు విడుదలైన వైసిపి సానుభూతిపరులు లకు అవినీతిపై వారి పోరాటానికి అండగా ఉంటామని అన్నారు.పది మంది యువకులు ఈ పంచాయతీ నిధులు పై అవినీతి జరిగిందని పోరాడిన వ్యక్తుల పై అక్రమ కేసులు బనాయించారు అన్నారు.ఎవరైతే ఫిర్యాదు చేశారో వారిలో ఏడుగురిని ఈ అక్రమ కేసులో ఉంచారనీ జగ్గయ్యపేట మండలం, ముక్త్యాలలో వైసిపి కార్యకర్తలు, సానుభూతి పరుల పై పోలీసులు అక్రమ కేసులు



పెట్టారని అన్నారు.అధికారపార్టీ మెప్పుకోసం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారు అని ఆరోపించారు.గత ఆరునెలల నుంచి గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి పై వైసిపి నాయకులు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారనీ తెలిపారు.వైసిపి సానుభూతిపరులఫిర్యాదుతో అధికారులు స్పందించి గ్రామ పంచాయతీపై సమగ్ర విచారణ చేసి పంచాయతీలో రెండు కోట్ల 90 లక్షల పైగా దుర్వినియోగం చేశారని జిల్లా ఉన్నతాధికారులు తెల్చారు అన్నారు.దీనితో వాళ్లకి అధికారులు షోకాజ్ నోటీస్ అందజేయడం జరిగింది అని తెలిపారు.పోలీసులు ఏకపక్షంగా ఒక వైపే అక్రమంగా కేసులు కట్టడం, మరోవైపు గాయాలు పాలైన ముస్లిం మహిళ షేక్ ఫరిదాబి ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించలేదు అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడ అవినీతి జరిగినా ప్రశ్నిస్తారు పోరాటం చేస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, మండల యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ షాబుద్దీన్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్పీ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677



# అనూరియా బాధితులను పరామర్శించిన మంత్రి దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరంలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనూరియా బాధితులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ పరామర్శించారు. ఆస్పత్రికి చేరుకున్న మంత్రి దుర్గేష్ ప్రతి బాధితుడిని వ్యక్తిగతంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి దుర్గేష్ భరోసా కల్పిస్తూ పలు కీలక సూచనలు చేశారు.తొలుత బాధితులకు అందుతున్న చికిత్సపై మంత్రి దుర్గేష్ వైద్యులతో చర్చించారు. ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులు, రికవరీ రేటుపై ఆరా తీశారు. బాధితులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కోలుకుంటున్న బాధితులు వైద్యుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తో పాటు పలువురు అధికారులు, వైద్య సిబ్బంది ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

**కార్మిక శాఖ మంత్రి వాస శెట్టి సుభాష్**



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించగా, ఆయన ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి సుభాష్ స్పష్టం చేస్తూ, కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు ఎక్కడ పెండింగ్‌లో ఉండకూడదని అన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సుపరిపాలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.రాజు, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గరికపాటి సూర్యనారాయణ, రామచంద్రపురం పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చంద మామ వాసు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, యాళ్ళ కృష్ణారావు, నియోజవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గణేష్ శర్మ, ఏఎంసి డైరెక్టర్ దడాల నాగార్జున, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేట్లపాలెం ఘటనపై హై లెవెల్ కమిటీ ఏర్పాటు

- 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం
- కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ నందు ఇంకా వైద్యం పొందుతున్న కార్మికులు





**ప్రజాభూమి బ్యూరో - కాకినాడ**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని 'సూర్యశ్రీ ఫైర్ వర్క్స్' బాణసంచా కేంద్రంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన భారీ పేలుడు ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా ప్రభుత్వాలను కదిలించింది. 23 మంది ప్రాణాలు పోగా, మరి కొంత మంది మృత్యువాతతో కొట్టు మిట్టాడుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో రోజు రోజుకూ ఆరోగ్యం క్షీణిస్తుంది. ఈ యూనిట్ లో కేవలం 8 మంది పని చేయడానికి మాత్రమే అనుమతి ఉండగా, ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 31 నుండి 40 మంది వరకు పని చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పేలుడు పదార్థాల నిల్వ: లైసెన్స్ ప్రకారం 15 కిలోల పేలుడు పదార్థాలకు మాత్రమే అనుమతి ఉండగా, అక్కడ 500 నుండి 1000 కిలోల వరకు పదార్థాలను వినియోగించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఫ్యాక్టరీలో స్ప్రింక్లర్లు వంటి అగ్నిమాపక వ్యవస్థలు లేకపోవడం, విద్యుత్ వైరింగ్ మరియు ఫ్యాన్లు ఏర్పాటు చేయడం వంటి నిబంధనలకు విరుద్ధమైన చర్యలు జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీని 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించింది. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు నలుగురు కీలక అధికారులను సామర్లకోట తహసీల్దార్, ఎస్.ఐ, అగ్నిమాపక అధికారి మరియు లేబర్ ఇన్ స్పెక్టర్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే సస్పెండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ యజమాని అడబాల అర్జున్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. మరో వ్యక్తి వీరబాబు కోసం గాలింపు కొనసాగుతోంది. యజమాని తండ్రి శ్రీనివాసరావు ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ?20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. గాయపడిన వారికి మెరుగైనవైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 23కి చేరింది, వీరిలో ఎక్కువ మంది మహిళా కూలీలే ఉన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని బాణసంచా కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా అనధికారికంగా నిర్వహిస్తున్న బాణసంచా కేంద్రాలను అధికారులు గుర్తించి మూసివేస్తున్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా సిఎం సహాయ నిధి : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్


**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**




రామచంద్రపురం నియోజకవర్గంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 34 మంది లబ్ధిదారులకు రూ.30.86 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్త ప్రదీక్షణములు

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**



పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సోమవారం సాయంత్రం గం.5.30 నిముషాలకు ఏడు మారేడు దళములతో ఏడు ప్రదిక్షణములలో పాల్గొన్న భక్తులు సంఖ్య సుమారుగా 200మంది ప్రదీక్షణములు పూర్తి చేసినారుతదానంత్రం. గం.7లకు దూబసేవ, 7.30నిముషాలకు శ్రీ స్వామి వారి పంచాహారతి సేవ జరుగును. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహధికారి ముచ్చర్ల శ్రీనివాస రావు, సుప్రింటెండెంట్ వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం : చైతన్య రాజు

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



కిమ్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగిన 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు - ఈ సభల విజయానికి తోడ్పడిన వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన చైతన్య రాజు ఫిబ్రవరి 28 వ తేదీ శనివారం మరియు మార్చి1వ ఆదివారం రెండు రోజుల పాటు అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు ఘనంగా జరిగాయని, రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల లోని అనేక మంది తెలుగు వారి నుండి విశేష స్పందన లభించిందని,సుమారు 50 వేల మందికి పైగా ప్రత్యక్షంగా హాజరు కాగా లక్షల సంఖ్యలో తెలుగు వారు సాంఘిక మాధ్య మాల ద్వారా ఈ సభలను వీక్షించి స్పందించడం చాలా సంతోషదాయకమని మరియు స్ఫూర్తిదాయక మని ఈ ప్రపంచ తెలుగు మహా సభల నిర్వాహ కులు, కిమ్స్ మరియు చైతన్య విద్యా సంస్థల స్థాపకులు మరియు చైర్మన్, మాజీ శాసన మండలి సభ్యులు మరియు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కె.వి.వి సత్యనారాయణ రాజు(చైతన్య రాజు) తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమాలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా మరియు ఒరిస్సా రాష్ట్రాల గవర్నర్లు, అనేక మంది న్యాయ మూర్తులు,కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు,సినీ ప్రముఖులు,ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు,పాత్రికేయులు,ఉపాధ్యాయులు, తెలుగు పండితులు, ప్రవచన కర్తలు, అష్టావధానులు,శత, సహస్రావధానులు, రాష్ట్రం నాలు మూలాల నుండి కవులు,తెలుగు భాషాభిమానులు విచ్చేసి ఈ ప్రపంచ మహా సభలను విజయవంతం చేయడంలో భాగస్వాములైన వారందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలలో 16 తెలుగు సాహిత్య సదస్సులు, సుమారు 150 మంది కవులచే జరిపిన కవి సమ్మేళనం అద్భుతం, అనూహ్యం మరియు అమృత కలశం అని మరియు అంత మంది కవులు మరియు పండితులకు ఒకే వేదికపై సన్మానం అరుదైన అవకాశమని చైతన్య రాజు తెలిపారు. తెలుగు సంస్కృతిసాంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడాలని చైతన్య రాజు,కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ మరియు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ శశి కిరణ్ వర్మ కోరారు.

## సోములగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున 50 మంది విజ్ఞాన శాస్త్రవేత్తల ఫోటో ఆవిష్కరణ**



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

మండలంలోని సోములగూడెం గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల ఆవరణలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. భారత గర్వించదగ్గ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించిన ఫిబ్రవరి 28వ తేదీని పురస్కరించుకొని ఈ విజ్ఞాన ప్రదర్శను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని ఆమె కొనియాడారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ మరియు సోషల్ వర్కింగ్ మోడల్స్ సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, పెరుగుతున్న కాలుష్య నివారణమార్గాలు, అధునాతన సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య సూత్రాలపై చిన్నారులు తమ మేధస్సుకు పదును పెట్టి అద్భుతమైన నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు తాము తయారు చేసిన ప్రాజెక్టుల పనితీరును పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులకు వివరించిన తీరు వారిలోని శాస్త్రీయ దృక్పథాన్ని చాటి చెప్పింది. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల ఆవిష్కరణలతో, శాస్త్రీయ ఆలోచనలతో విజ్ఞాన గనిని తలపించింది. ఈకార్యక్రమంలో ఆకట్టుకున్న 50 మంది విజ్ఞాన శాస్త్రవేత్తల ఫోటో ఆవిష్కరణ. భారతీయ గడ్డపై విజ్ఞాన శాస్త్ర పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగురవేసిన 50 మంది శాస్త్రవేత్తల ఫోటోలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి ఆవిష్కరించిన తీరు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సొందె లక్ష్మయ్య, కాక లక్ష్మణ్, పాఠశాల సిబ్బంది రమాదేవి, వీర్రాజు, డిప్యూటీ వార్డెన్ భద్రమ్మ, సావిత్రి , సురేష్, నీలిమ, స్వర్ణలత , కమల, వెంకటలక్ష్మి, నీలవేణి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఆర్డర్‌లో షాక్... వెల్డింగ్ మిషన్ స్థానంలో ఉప్పు ప్యాకెట్లు!



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లిలో ఒక వినియోగదారుడు సుమారు రూ.7,600 విలువ గల వెల్డింగ్ మిషన్‌ను Amazonలో ఆర్డర్ చేయగా, డెలివరీ సమయంలో అదే బరువుతో ఉన్న ఉప్పు ప్యాకెట్లు అందాయి. పార్సిల్‌ను ఓపెన్ చేస్తూ వీడియో తీసిన కారణంగా అసలు విషయం బయటపడింది. వెంటనే ఆ వీడియోను కంపెనీకి పంపించగా స్పందించిన అధికారులు వస్తువును తిరిగి తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీడియో లేకపోతే నష్టపోయేవాడినని వినియోగదారుడు వాపోయాడు. మార్పిడి ఎక్కడ జరిగిందో తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం

**పలు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్ ప్రారంభం**

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో రామచంద్రపురం పట్టణం, పరిసర గ్రామాల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. స్థానిక 27వ వార్డులో రూ.10.60లక్షలతో సీసీ డ్రైన్లు, రూ.18.50 లక్షలతో సీసీ రోడ్లు, 3వ వార్డులో సీసీ రోడ్డు, 7వవార్డులో రూ.15.60లక్షలతో సీసీ రోడ్డు, 9వ వార్డులో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు, 15వ వార్డులో రూ.8.50 లక్షలతో తాగునీటి పైపులైన్, 16వ వార్డులో రూ.13 లక్షలతో సీసీ డ్రైన్-రోడ్డు, 17వ వార్డులో రూ.7.70 లక్షలతో సీసీడ్రైన్ పనులను ప్రారంభించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చోడవరం గ్రామంలో రూ.28 లక్షలతో సీసీరోడ్డు, నరసాపురపుపేటలో నాలుగు సీసీ రోడ్లకు రూ.21 లక్షలు, ఓదూరు గ్రామంలో రూ.11 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ ఏసురత్నం, రామచంద్రపురం పట్టణ, రూరల్ కూటమిపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బాబు చొరవతో నా ఇల్లు నాకు వచ్చిందయ్యా...!

- నా అర్జీకి న్యాయం జరిగింది
- కృతజ్ఞతతో కలెక్టరేట్‌కు వచ్చిన వృద్ధురాలు

**ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు**

ప్రజల అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతుందనే భావన ఉన్న నేపథ్యంలో, ఒక వృద్ధురాలి కృతజ్ఞతాభావం జిల్లా యంత్రాంగంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. "అర్జీ ఇచ్చామా... పని అయిపోయిందా... వెళ్ళిపోయామా" అన్న భావనకు భిన్నంగా, తన సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు చెప్పేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్‌కు రావడం విశేషంగా నిలిచింది. హిమాన్షు శుక్ల నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన తొలి గ్రీవెన్స్ డే (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అందిన మొట్టమొదటి అర్జీ ఇదే కావడం విశేషం. వృద్ధురాలు తన సమస్యను వినిపించగానే, కలెక్టర్ మానవీయ దృక్పథంతో స్పందించి, వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం" అనే సందేశాన్ని ఆయన ఈ సందర్భంగా చాటిచెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఆలస్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టారు. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యను పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపించారు. చిరకాలంగా ఎదురుచూస్తున్న సమస్య ఒక్క అర్జీతో పరిష్కారమవడంతో వృద్ధురాలి ఆనందానికి అవధులు లేకపోయాయి.

### శరీరం సహకరించకపోయినా... కృతజ్ఞత చెప్పాలనే తపన

వయస్సు పైబడి, ఆరోగ్యం సహకరించకపోయినా... తన సమస్యను పట్టించుకుని తన కుమారుని నుంచి తన ఇంటిని తనకు ఇప్పించిన కలెక్టర్‌కు స్వయంగా కృతజ్ఞతలు చెప్పాలని ఆమె నిర్ణయించుకున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో అతి కష్టం మీద కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో జిల్లా అభివృద్ధి పై సీఎం గారితో సమావేశం నేపథ్యంలో కలెక్టర్ విజయవాడకు వెళ్లటంతో అందుబాటులో వున్న జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్‌ను ఆమె కలిశారు. వారికి మిఠాయిలు అందజేసి, మనస్ఫూర్తిగా దీవించారు. ఈ సంఘటన అక్కడి సిబ్బందిని కూడా భావోద్వేగానికి గురిచేసింది. ఒక సామాన్య వృద్ధురాలి కృతజ్ఞత, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రజల అర్జీలపై తక్షణ స్పందన, మానవీయ దృక్పథం ఉంటే పరిపాలన ఎలా ఉండాలో ఈ సంఘటన చూపించింది. ప్రజా సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చూపుతున్న చొరవ ఫలితంగా, ఇది జిల్లా యంత్రాంగానికి ఒక ప్రేరణాత్మక ఘట్టంగా నిలిచింది.

### సమస్య నేపథ్యం ఇది...

గత సంవత్సరం సెప్టెంబర్ 22వ తేదీన కావలికి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన మొదటి పి జి ఆర్ ఎస్ లో మొట్టమొదటి అర్జీని ఆమె వద్ద నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్వీకరించారు. ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి తాను నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని తనను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడని,



నిలువ నీడ లేకుండా చేశాడరని వాపోయింది. తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి ఆమె ఇంటిని ఆమెకు గౌరవంగా జిల్లా కలెక్టర్ అప్పగించారు.

## మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాభూమి ప్రతినిధి - ఉప్పలగుప్తం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కె.వి ఆర్డిఎస్ఎస్ ఫీడర్ వర్క్ జరుగుతుందని మండలంలోని టి.చల్లపల్లి,ఎస్.యానం, వాసాలతిప్ప, నక్కరామే శ్వరం, గ్రామాలకు మంగళవారం ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించ వలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే,రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు,

ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 3, మార్చి 2026

## కిక్‌బాక్సింగ్‌లో మెరిసిన ద్రాక్షారామం విద్యార్థి విష్ణువర్ధన్
-మంత్రి సుభాష్ అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

న్యూఢిల్లీలో గత నెల ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు నిర్వహించిన 5 వ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ –2026 పోటీల్లో ద్రాక్షారామానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి కే. విష్ణువర్ధన్ అద్భుత ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్ మెడల్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించాడు. తాను సాధించిన పతకాలతో సోమవారం రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ విష్ణువర్ధన్‌ను అభినందిస్తూ రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. భవిష్యత్తులో మరింతగా రాణించి రామచంద్రపురం నియోజకవర్గానికి జాతీయ–అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మంత్రి ఆశీర్వదించారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై విజయం సాధించడం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్ లు పాల్గొని విష్ణువర్ధన్, విష్ణువర్ధన్ కోచ్ బాలకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు. పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తాడిపూడి ఇసుక రాంపు పై ఫిర్యాదు



ప్రజాభూమి ప్రతినిధి–తాడిపూడి

తాళ్లపూడి మండల తాడిపూడి ఓపెన్ రీచ్లో నిబంధనలు కు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని వాటిపై చర్యలు తీసుకోవాలని తాడిపూడి గ్రామస్తులు నుండి సోమవారం నాడు మండల తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన పి.జి.ఆర్ ఎస్ లో పిర్యాదు వచ్చిందని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గ్రామానికి చెందిన నామ సురేంద్ర, సిద్దా రాధాకృష్ణ తదితరులు మాట్లాడుతూ, కొవ్వూరు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయం నకు తమ ఫిర్యాదులు అప్పగించినట్లు తెలిపారు. సత్వర చర్యాలు చేపట్టాలని, రానున్న కాలం లో ప్రమాదకర పరిస్థితులు ఎదురవ్వ నున్నాయని వారు పేర్కొన్నారు.

## వాడపల్లిలో "పల్లె నిద్ర" కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు ఆత్రేయపురం పోలీసు స్టేషన్ పరిధిలోని వాడపల్లి గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆత్రేయపురం సబ్–ఇన్‌స్పెక్టర్ ఎస్. రాము, పోలీసు సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతల పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించారు. అలాగే సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, పోక్సో చట్టం, సోషల్ మీడియా వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు లేదా సమస్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని గ్రామ సమస్యలపై పోలీసులతో చర్చించారు.

## తులసి రెడ్డిని కలసిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

అమలాపురంలో జరుగుతున్న తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు వెళ్తున్న కడప మాజీ జడ్పీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి మార్గమధ్యలో రాజమండ్రి మంజీరా హోటల్ లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోడా వెంకట్ సూచన మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి(ఆర్గనైజింగ్ ) పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తులసిరెడ్డి కి చిరు సత్కారం చేసారు . ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధానకార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, మాజీ అధికారప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్,రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్ జహ బేగ్,జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు రఫీ ఉల్లాహ్ బేగ్,గన్నిన రామారాయుడు,ఇజ్జు సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొతా శారద తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా కార్యకర్తల వద్దకు వెళ్లి జనసేన ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేపిస్తున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృషి కొనసాగిస్తున్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఆయన స్వయంగా కార్యకర్తల వద్దకు వెళ్లి సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నారు. సోమవారం జీలుగుమిల్లిలోని జనసేన పార్టీ కార్యాలయం గడ్డమనగు గార్డెన్స్‌లో కార్యకర్తలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "జనసేన పార్టీ ప్రతి కార్యకర్త ఒక సైనికుడు. సభ్యత్వ నమోదు చేయించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు, పార్టీ బలోపేతానికి మొదటి అడుగు" అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, పారదర్శక రాజకీయాలు, సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న జనసేనకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని మరింత శక్తివంతం చేయడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు గుర్తింపు, భద్రతతో పాటు పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం మరింత బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాగలి శ్రీను, కోలా మధు, నాలి శ్రీనివాస్, బొంతు రామకృష్ణ, నెర్సు రాజేష్, అమృతపల్లి రవి, రాయి సుబ్బారావు, మేకల శ్రీనివాసరావు, కూరకుల సత్యనారాయణ, అమృతపల్లి భరత్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై రైతులకు శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గజ్జరం గ్రామంలో గల రైతులకు మంతెన రాజు గారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఉద్యాన అధికారి కొవ్వూరు డి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ కోకో పంటలో ఉద్యాన శాఖ ద్వారా కోకో మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతులకు 35% రాయితీ తో ఇవ్వడం జరుగుతుందని, అలాగే వివిధ రకాల అంతర పంటల రాయితీల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శాస్త్రవేత్త విజయప్రసాద్ పాల్గొని వాతావరణం దృశ్య కోకో పాడ్ రాట్ అనే తెగులు వ్యాపించే అవకాశం ఉండడం వలన దీనికి సస్య రక్షణ గా హెక్సకోనజోల్ 5 శాతం 2మీ.లీటరు నీటికి , 10 రోజులు తరువాత కర్బెండిజిం మన్కోజెబ్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. రాయితీపై రైతులు అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ పాములో నీటి యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు , ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వ్యవసాయ అధికారి రుచిత, మంతెన రాజు, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు మరియు నవభారత్ ఆయిల్ పామ్ సిబ్బంది మరియు రైతులు గన్నిన సత్తిబాబు, కాకర్ల జగద్గురు, కాకర్ల చంద్రశేఖర్, అల్లూరి సత్య శివరామ కృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయలు, ముళ్ళపూడి రామచంద్రం, కొటారు శ్రీరామ్మోహన్, కొటారు జగదీష్ తదితర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రావులపాలెం మండలంలో వైసీపీకి ఎదురుదెబ్బ

## మాజీ మండలాధ్యక్షులు దొమ్మేటి జనసేనలో చేరిక.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రావులపాలెం మండలంలో వైసీపీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేవరపల్లి గ్రామ సర్పంచ్, మాజీ మండల వైసీపీ అధ్యక్షులు దొమ్మేటి అర్జున రావు వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరారు. సోమవారం కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దొమ్మేటికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అర్జునరావుతో పాటు దొమ్మేటి మణికంఠ కూడా జనసేనలో చేరారు. ఈ సందర్భంగా అర్జున రావు మాట్లాడుతూ జనసేపార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి, నియోజకవర్గంలో బండారు శ్రీనివాస్ నాయకత్వాన్ని బలపరచడానికి జనసేనలో చేరనన్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ, పంచాయతీ రాజ్ శాఖల బలోపేతానికి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో కలసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమాలలో జనసేన మండలాధ్యక్షులు తోట స్వామి, జిల్లా కార్యదర్శులు బొక్క ఆదినారాయణ, దొంగ వెంకట సుబ్బారావు, బండారు బాబి, దేవరపల్లి పార్టీ అధ్యక్షులు అప్పారి నాగేంద్ర, శరత్ పవన్, రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా ఐకాన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం శ్రీ చైతన్యలో అంగరంగ వైభవంగా ఐకాన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్, మండపేట రీజినల్ ఇంచార్జ్ ఎన్వీఎల్ నరేష్ హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సి బ్యాచ్ కోఆర్డినేటర్ విశ్వేశ్వరరావు తో పాటుగా ముఖ్య అతిథిగా ఐకాన్ జోనల్ ఇన్చార్జ్ చక్రవర్తి పాల్గొని, శ్రీ చైతన్య యాజమాన్యం అద్భుతమైనటువంటి ఐకాన్ ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. 6,7, 8 తరగతి విద్యార్థులుతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జోనల్ ఐకానిక్ ఇన్చార్జి చక్రవర్తి ఐకాన్ ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రీజినల్ ఇన్చార్జ్ నరేష్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థి యొక్క భవిష్యత్తుని మరింత మెరుగుపరచడానికి తోడ్పడుతుందని వివరించారు. వివిధ సబ్జెక్టుల గురించి వివరిస్తూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది . అదేవిధంగా ఈ కార్యక్రమంలో హై స్కూల్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జ్ మూర్తి, ఐకాన్ టీచర్లు బృందం పాల్గొనడం జరిగింది.

## వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం



ప్రజా భూమి ప్రతినిధి–ఎటపాక

మండలంలోని వెంకటరెడ్డిపేట, గుండాల కాలనీ గ్రామాల్లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం నుంచి స్వామివారిని పల్లకిలో కల్యాణ మండపానికి తీసుకువచ్చి మధుపర్కం, జీలకర్ర–బెల్లం, మాంగళ్యధారణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు గొట్టు పుల్ల రాజగోపాలాచార్యులు తదితరులు పూజలు నిర్వహించారు.

## ఆవెల్తి గ్రామం లో అగ్ని బాధితరాలన్ని పరామర్శించిన ముద్రగడ



ప్రజా భూమి ప్రతినిధి–శంఖవరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఆవెల్తి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వై సి పి ఇంచార్జి ముద్రగడ గిరి బాబు ఆవెల్తి గ్రామానికి చెందిన గోము చల్లయమ్మ తాటాకు ఇల్లు ఇటీవలే కాలంలో అగ్ని ప్రమాదానికి గురై కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముద్రగడ గిరిబాబు సోమవారం ఆవెల్త్ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబానికి బట్టలు, బియ్యం, ఆర్థిక సాయం అందించి వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో ప్రమాదంలో గాయపడ్డ అర్జున్ రావుని పరామర్శించిన ముద్రగడ రవిబాబు



ప్రజా భూమి ప్రతినిధి–శంఖవరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం తాళ్లపాలెం గ్రామంలో మాజీ ఎం పి టీ సి బలవంతుల అర్జునరావు ఇటీవలే కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు సోమవారం వారి నివాసానికి వెళ్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు అర్జున రావు ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్చి 9 తేదిన నన్నయలో ప్లేస్మెంట్ డ్రైవ్

ప్రజాభూమి ప్రతినిధి–రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హెటిరో డ్రగ్స్ మరియు ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీల ఆధ్వర్యంలో మార్చ్ 9 ఉదయం 10 గంటల నుండి క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ 18 నుంచి 28 సంవత్సరాల పదవ తరగతి ,ఇంటర్, ఐటిఐ పాస్ ఆర్ ఫెయిల్ అయిన పురుష అభ్యర్థులకు మరియు బీఏ, బీఎస్సీ, బీకాం డిప్లమా, బిటెక్ చదివిన 18 నుంచి 25 సంవత్సరాల పురుష అభ్యర్థులకు ఎంఆర్ఎఫ్ టైర్స్ హైదరాబాద్ సదాశివపేట నందు వివిధ పోస్టులకు విశ్వవిద్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 17500 నుంచి 20,500 వరకు స్టైఫండ్ ఇస్తారని, కేటగిరీలు వారీగా ఇంక్రిమెంట్లు, అలెన్సులు మరియు వసతి సదుపాయం ఉంటాయన్నారు. అలాగే హెటిరో డ్రగ్స్ హైదరాబాద్ కంపెనీలో 2024, 2025 ,2026 లో పాసైన బీఎస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ , ఐటిఐ చదివిన పురుష అభ్యర్థులకు కెమిస్ట్, జూనియర్ టెక్నీషియన్, జూనియర్ ఆఫీసర్, ట్రైనీలుగా 2.3 నుంచి 2.8 లక్షలు వార్షిక జీతంతో పని చేయుటకు హైదరాబాదులో ఉద్యోగ అవకాశాల కొరకు ఇంటర్వ్యూ లు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9515481671 మరియు 9347 153 270 నెంబర్లను సంప్రదించగలరు.



# మంత్రి కందుల దుర్గేష్ కృషితో పిట్టల వేమవరానికి సీసీ రోడ్డు మంజూరు

- యర్రాయిచెరువు – పిట్టల వేమవరం రహదారికి రూ. 1.30 కోట్లు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు జారీ
- నిడదవోలు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- ఇచ్చిన హామీలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్న మంత్రి దుర్గేష్..హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి–నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చొరవతో మరో కీలక మౌలిక సదుపాయాల పనులకు మోక్షం లభించింది. నియోజకవర్గ పరిధిలోని యర్రాయిచెరువు నుండి పిట్టల వేమవరం వరకు నిర్మించ తలపెట్టిన 1.1 కి.మీ. పొడవైన సీసీ రోడ్డుకు కూటమి ప్రభుత్వం రూ. 1.30 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న జిల్లా ప్రధాన రహదారులు మరియు రాష్ట్ర రహదారులను మెరుగుపరిచే క్రమంలో భాగంగా, ఆర్ అండ్ బీ శాఖ సోమవారం జీవో ఆర్టీ నంబర్ 115ను విడుదల చేసింది. మంత్రి కందుల దుర్గేష్ పంపిన ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ నిధులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. "నిడదవోలు నియోజకవర్గంలోని రోడ్ల సమస్యలకు స్వస్తి పలకడమే మా లక్ష్యం. ఇప్పటికే మరిన్ని ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి, త్వరలోనే అవి కూడా ఆమోదం పొందుతాయి. నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం" అని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు కావడం పట్ల పిట్టల వేమవరం గ్రామస్థులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇది నిజంగా మంచి ప్రభుత్వం" అని వారు కొనియాడారు.

